



పి.గన్నవరం అక్విడెక్టు వద్ద డొక్కా సీతమ్మ విగ్రహం



సూర్యారావుపాలెంలో నీట మునిగిన వరి పొలాలు

ఉండ్రాజవరం మండలం సూర్యారావుపాలెంలో పంటనష్ట వివరాలను మంత్రులకు వివరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ఎర్రకాల్వ ముంచేసింది!

- మంత్రుల ముందు రైతుల గోడు
- ఇన్‌పుడ్ సబ్సిడీ కాదు..
- ముంపునకు శాశ్వత పరిష్కారం కావాలని వేడుకోలు
- కంసాలిపాలెం పొలాలన్నీ ఇంకా గోదారంత లోతు నీటిలోనే
- సూర్యారావుపాలెం, తాళ్లపాలెంలో కుళ్లిపోయిన వరి నాట్లు
- ఎర్రకాలువ సమస్య శాశ్వత పరిష్కారం చూస్తాం : మంత్రులు
- జిల్లాలో అచ్చన్న, దుర్గేష్, అనిత ముంపు ప్రాంతాల పర్యటన

(రాజమహేంద్రవరం -ఆంధ్రజ్యోతి)

"ఎర్రకాలువ ముంచేసింది. ప్రతీ ఏటానో, లేదా రెండేళ్లకొకసారో ఎర్రకాలువ మమ్మల్ని ముంచేస్తోంది. నోటికాడ కూడు పడగొట్టి, అప్పులపాలు చేస్తోంది. వ్యవసాయం అంటేనే భయపడేలా చేస్తుంది. రైతు దుఃఖదాయనిగా మారిన ఎర్రకాలువ ముంపు నుంచి మాకు శాశ్వత పరిష్కారం చూపించండి. ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చినా, ఇవ్వక పోయినా పర్వాలేదని" ఎర్రకాలువ బాధితులైన ఉండ్రాజవరం మండలంలోని సూర్యారావుపాలెం, కాల్దారి, నిడదవోలు మండలంలోని తాళ్లపాలెం, కంసాలిపాలెం రైతాంగం మంత్రులకు గోడు వినిపించింది. తాళ్లపాలెంలో ఒక రైతు ఏకంగా తమ కష్టాలు చెబుతూ బావురుమని ఏడ్చేశాడు. రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కె.అచ్చన్నాయుడు, హోం శాఖామంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ఢిల్లీబాబు, ఎన్‌జీ రంగా వ్యవసాయవర్సిటీ రీసెర్చి విభాగం డైరెక్టర్ పి.సత్యనారాయణ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు తదితరులు ఎర్రకాలువ ముంపు బాధిత రైతాంగాన్ని పరామర్శించి, నష్టపోయిన పొలాలను పరిశీలించారు. సూర్యారావుపాలెంలో, కాల్దారిలో ఎర్రకాలువకు రెండు గండ్లు పడ్డాయి. దీంతో 2500 ఎకరాలకు పైగా వరిపొలాలు మునిగిపోయాయి. వారం రోజులకంటే ఎక్కువగా నీరుండడంతో మొత్తం నాట్లన్నీ చచ్చిపోయాయి. ఈ పొలాలను మంత్రులు పరిశీలించి అక్కడ రైతుల గోడు విన్నారు. సూర్యారావుపాలెం గ్రామానికి చెందిన ఉన్నమట్ల చిరంజీవి, మట్ట శ్రీను తూము బాలాజీ, కాల్దరికి చెందిన తానింకి రామకృష్ణ, పిల్లా నరసయ్య వంటి రైతులు మాట్లాడుతూ చాలా ఏళ్ల నుంచి ఎర్రకాలువ సమస్య ఉందన్నారు. జంగారెడ్డిగూడెంలో ప్రాజెక్టుకు నిండిపోయిన తర్వాత అక్కడి నీరంతా కిందకు వదిలేయడం వల్ల ఈ సమస్య వస్తోందన్నారు. నందమూరి అక్విడక్ట్‌కు ఇవతల ఎర్రకాలువ గట్టు బాగా ఎత్తుచేసి మురుగు పోయేటట్టు, వరద నీరు తిరిగి రాకుండా స్లూయిజ్‌లు నిర్మిస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అక్కడ గట్లకు పడిన గండ్లను రైతులు చూపించారు. కొందరు రైతులు ఇష్టానుసారం తూరలు పెట్టేయడం వల్ల కూడా వరద నీరు పొలాలకు వచ్చేస్తోందని కూడా మంత్రులకు, అధికార్లకు చెప్పారు. తాళ్లపొలం గ్రామంలో నాట్లు కుళ్లిపోయిన వందలాది ఎకరాలను మంత్రులకు చూపిస్తూ ఉప్పులూరి శ్రీనివాస్, జగత వీరనాగేశ్వరరావు అనే రైతులు ఎర్రకాలువ బాధలు వివరించారు. ఒక రైతు తాను కాలువ వల్ల చిన్నప్పటి నుంచి పడ్డ కష్టాలు వివరిస్తూ బావురుమని ఏడ్చేశాడు. కోట సత్తెమ్మ గుడి దాటిన తర్వాత ఉన్న కంసాలిపాలెం రైతాంగం పరిస్థితి మరీ దారుణం. ఇక్కడ సుమారు 1200 ఎకరాల ఆయకట్టు ఉంటే, సుమారు 900 ఎకరాలు పంట పొలాలు ఇంకా చెరువుగా కనిపిస్తున్నాయి. ఎవరిపొలం ఎక్కడ ఉందో కూడా చెప్పలేని పరిస్థితి. కొందరు రైతులు తమ పొలాల్లో కుళ్లిపోయిన వరి నాట్లను తీసుకొచ్చి మంత్రులకు చూపించి వివరించారు. అవన్నీ వినడమే కాకుండా అక్కడి పరిస్థితిని స్వయంగా చూసిన మంత్రులు చలించిపోయారు. ప్రభుత్వం రైతాంగానికి అండగా ఉంటుంది. ఒక్క రైతుకు కూడా ఇబ్బంది కలగనీయమని, మీరు చెప్పినట్టు ఎర్రకాలువ వరద నుంచి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. రైతుల భుజం తట్టి, తమ కూడా తీసుకొచ్చిన ఎన్‌జీ రంగా వ్యవసాయ వర్సిటీ రీసెర్చి డైరెక్టర్ పి.సత్యనారాయణతో పంట ఏ స్థాయిలో నష్టపోతే, ఏం చేయాలని, తిరిగి ఏరకం పంట వేస్తే నష్టం ఉండదో, ఇంకా నీటిలోనే పంట ఉంటే ఏమి చేయాలో సలహాలు, సూచనలు ఇప్పించారు. కొందరు రైతు బొండాల రకం కొనడం లేదని చెబితే, ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి చంద్రబాబు మంచిపనిచేశారని రైతులు అనగా, ఇది అందరికీ చెప్పాలని మంత్రి అచ్చన్న అన్నారు. ఇప్పటికే ఇచ్చిన పాసుపుస్తకాలు రద్దయినట్టేనని సమాధానంగా చెప్పారు.



ధవళేశ్వరం బ్యారేజీ వద్ద సముద్రంలోకి వదలిన వరద నీటి ప్రవాహం

అక్కడ తగ్గి.. ఇక్కడ పెరిగింది..

ధవళేశ్వరం వద్ద పెరుగుతున్న వరద.. భద్రాచలం వద్ద తగ్గుముఖం

రాత్రి 11 గంటలకు బ్యారేజి నుంచి 16,09,099 క్యూసెక్కులు కిందకి..

రాజమహేంద్రవరం, జూలై 28(ఆంధ్రజ్యోతి) : భద్రాచలం వద్ద గోదావరి వరద తగ్గుముఖం పట్టింది. శనివారం అర్ధరాత్రి ఒంటి గంటకు 53.90 అడుగులకు పెరిగిన నీటిమట్టం ఆదివారం రాత్రి 11 గంటలకు 47.40 అడుగులకు తగ్గింది. సోమవారం ఉదయం 9 గంటలకు ఇక్కడ నీటిమట్టం 44.90కు దిగిరావచ్చని ఫోర్‌కాస్ట్ రిపోర్టు చెబుతోంది. కూనవరం, చింతూరు, ధవళేశ్వరం వద్ద కూడా సోమవారం ఉదయం 9 గంటలకు వరద పెరుగుదల తగ్గుముఖం పడుతుందని సీడబ్ల్యూసీ లోయర్ గోదావరి డివిజన్ ఈఈ జారీచేసిన ఫ్లడ్ ఫోర్‌కాస్ట్ రిపోర్ట్‌లో స్పష్టంచేశారు. ఆదివారం రాత్రి 11 గంటలకు బ్యారేజీ నీటిమట్టం 15.80 అడుగులకు చేరింది. బ్యారేజీ నుంచి గోదావరిపాయల గుండా దిగువ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు 16,14,844 క్యూసెక్కులు వెళుతోంది. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక అమలులో ఉంది. కాగా రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కె.అచ్చన్నాయుడు, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఆర్డీవో చైత్రవర్షిణి తదితరులు సీతానగరం, రాజమండ్రి రూరల్ మండలాల్లోని ముంపు ప్రాంతాల్లో పర్యటించి వారిని ఆదుకోవడానికి హామీ ఇచ్చారు.



గోష్పాదక్షేత్రాన్ని ముంచెత్తిన వరద గోదావరి

కొవ్వూరు గోష్పాదం మునక

కొవ్వూరు, జూలై 28 : నదీ పరివాహక ప్రాంతాల్లో గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా అఖండ గోదావరి ఉప్పొంగి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆదివారం కొవ్వూరు గోష్పాదక్షేత్రం అంతా వరదలో చిక్కుకుంది. ముఖ్యంగా గోష్పాదక్షేత్రంలో స్నానఘట్టాలను పూర్తిగా ముంచెత్తి గణపతి ఆలయం వద్ద నుంచి క్షేత్రంలోకి ప్రవేశించింది. శివాలయం, కనకదుర్గమ్మ, వినాయకుని, ఆలయాలు, సాయిబాబా మందిరం దాటి గీతా మందిరం వరకు వరద ప్రవాహం చేరుకుంది. క్షేత్రంలోకి ప్రవేశించే రెండు రహదారులు పూర్తిగా వరద నీటిలో చిక్కుకున్నాయి. వరద ఉధృతి ప్రమాదకరంగా ఉండడంతో క్షేత్రంలోకి వచ్చే రహదారుల ప్రారంభంలో తాడు కట్టి, బారికేడ్లు ఏర్పాటుచేశారు. నదిలో ఎవరూ దిగరాదని అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టారు.



బొబ్బిల్లంక వంతెన వద్ద స్లూయిస్‌ను పరిశీలిస్తున్న మంత్రి

ముంపు ప్రాంతాల్లో వ్యవసాయ మంత్రి విస్తృత పర్యటన

ఉండ్రాజవరం/నిడదవోలు/సీతానగరం/రాజమహేంద్రవరం రూరల్, జూలై 28 : జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఆదివారం మంత్రుల బృందం పర్యటించింది. ముంపు ప్రాంతాల్లో పొలాలను సందర్శించి పంటనష్టంపై వారు ఆరా తీశారు. ఉండ్రాజవరం మండలం కాల్దరి, పసలపూడి, సూర్యారావుపాలెం గ్రామాల్లో నీటమునిగిన పంటపొలాలను మంత్రి అచ్చన్నాయుడుతోపాటు హోంమంత్రి వంగలపూడి అనిత, పర్యాటకశాఖా మంత్రి కందుల దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఎర్రకాలువ వల్ల పొలాలు ముంపునకు గురికాకుండా ప్రభుత్వం ముంపు నివారణకు తక్షణ, మధ్యస్థ, శాశ్వత పరిష్కారం దిశగా లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తామని వారు చెప్పారు. తొలుత ఎర్రకాలువ ముంపునకు గురైన పంటనష్టాలను తెలిపే ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రుల బృందం పరిశీలించింది. కలెక్టర్ ప్రశాంతి వారికి వివరాలను తెలిపారు. అనంతరం మంత్రులు వేలివెన్ను గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఇంటి వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రులను ఎమ్మెల్యే శేషారావు శాలువాకప్పి పూలమాలలతో సత్కరించారు. అలాగే నిడదవోలు మండలం తాళ్లపాలెం, కంసాలిపాలెం, శింగవరం, రావిమెట్ల గ్రామాల్లో మంత్రులు పర్యటించి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. తాళ్లపాలెంలో ఎర్రకాలువ వరద ముంపునకు నష్టపోయిన రైతాంగానికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. సీతానగరం మండలంలో ముంపు సమస్యకు శాశ్వతపరిష్కారం చేపడతామని వ్యవసాయ శాఖామంత్రి అచ్చన్నాయుడు అన్నారు. ఆదివారం ఆయన సీతానగరం మండలంలోని బొబ్బిల్లంక, రాపాక గ్రామాలలోని ముంపు ప్రాంతాలను పరిశీలించారు. బొబ్బిల్లక స్లూయిస్ వద్ద గోదావరి నీటిమట్టం ఎక్కువగా ఉంటే స్లూయిస్ డోర్స్ మూసుకుపోతాయని, అందువల్ల వరద నీరు పంటచేలల్లోకి ఎగదన్నుతోందని కలెక్టర్ ప్రశాంతి మంత్రికి వివరించారు. అలాగే సీతానగరం మండలం పర్యటనకు వెళుతున్న మంత్రి అచ్చన్నాయుడు కాన్వాయ్‌ను రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడు, కాతేరు రైతులు ఆపడంతో వెంకటనగరం జంక్షన్ వద్ద ముంపునకు గురైన వరి పంటను పరిశీలించారు. వర్షాకాలంలో గోదావరి ఉధృతికి జల్ల కాలువ గేట్లు సరిగా లేకపోవడంతో గోదావరి నీరు జల్ల కాలువ ద్వారా రావడంతో తమ పొలాలు ముంపునకు గురౌతున్నాయని, ఆ ప్రాంతంలో లిఫ్ట్ ద్వారా నీరు బయటకు పోయేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరితో మాట్లాడి చర్యలు చేపడతానని మంత్రి రైతులకు హామీఇచ్చారు. మంత్రి వెంట రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఉన్నారు.

'సీతమ్మా'.. స్మరామి!



పి గన్నవరం మండలం లంకలగన్నవరంలో డొక్కా సీతమ్మ నివాసం

- అపర అన్నపూర్ణమ్మకు లభించిన గుర్తింపు
- మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు
- కూటమి ప్రభుత్వం నిర్ణయంపై సర్వత్రా హర్షాతిరేకాలు

పి.గన్నవరం, జూలై 28: అపర అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన డొక్కా సీతమ్మకు కూటమి ప్రభుత్వం అపూర్వమైన గౌరవాన్ని అందించింది. పాఠశాలల్లో అమలులో ఉన్న 'జగనన్న గోరుముద్ద' పథకాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా మార్పుచేశారు. మారుమూల లంక గ్రామంలో బ్రిటీషు కాలంలో అడిగిన వారికి లేదనకుండా అన్నం వండి వడ్డించిన సీతమ్మకు సముచిత గౌరవం దక్కడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేటలో 1841 సంవత్సరంలో అనప్పిండి భవానీశంకరం-నరసమ్మ పుణ్య దంపతులకు జన్మించిన సీతమ్మను లంకలగన్నవరం గ్రామానికి చెందిన జోగన్నకు ఇచ్చి 1850లో వివాహం చేశారు. వారికి ఇద్దరు కుమారులు, కుమార్తెలు జన్మించారు. పెళ్లైన ఏడాది దాటిన నాటి నుంచే నిత్యం అడిగిన వారికి లేదనకుండా అన్నం పెట్టిన ఘనత సీతమ్మకే దక్కుతుంది. బ్రిటిషు హయాంలో అప్పటి కలెక్టర్ సీతమ్మ తయారుచేసిన గరిక వేళ్ల పచ్చడి రుచి చూసి ఆశ్చర్యపడ్డారు. అలా సీతమ్మ అన్నదానం దశదిశలా వ్యాపించింది. ఈమె ఖ్యాతి గురించి తెలుసుకున్న ఏడవ ఎడ్వర్డ్ తన పట్టాభిషేకం సమయంలో ఆమె ఫొటోను తీయించి వెంటనే పంపించాలని అప్పటి కలెక్టర్‌కు లెటర్ రాశారు. దానిని సీతమ్మకు అందించి ఫొటో కావాలని కలెక్టర్ కోరగా మొదట అంగీకరించలేదు. తాను ప్రచారం కోసం ఈ సేవ చేయడం లేదని ఆమె సున్నితంగా అడ్డుచెప్పగా, కలెక్టర్ తాను మీ ఫొటో పట్టాభిషేకానికి పంపకపోతే తన ఉద్యోగానికి ఎసరు అవుతుందని చెప్పడంతో ఆమె అంగీకరించి ఫొటో దిగారు. ఈ ఫొటోను ఒక ప్రత్యేక ఆసనంలో ఉంచి ఎడ్వర్డ్ పట్టాభిషేకం చేసినట్టు చెబుతారు. తర్వాతకాలంలో ఆ ఫొటోను బ్రిటిషు ప్రభుత్వం ప్రత్యేకంగా ఉంచి లండన్‌లో ఏర్పాటుచేసిందని చెబుతారు. లండన్ పార్లమెంటులో ఉన్న సీతమ్మ ఫొటోను లోక్‌సభ స్పీకర్ బాలయోగి స్వయంగా చూసి ఆమె తమ కోనసీమకు చెందినవారని అక్కడి వారికి చెప్పగా, తనకు ప్రత్యేక గౌరవం లభించిందని బాలయోగి చెప్పేవారు. ఇక లంకల గన్నవరంలో సీతమ్మ నివాసం, గృహోపకరణాలు, వంటసామగ్రిని ఆమె కుటుంబీకులు భద్రపరిచారు. ఇల్లు శిథిలావస్థకు చేరుకోగా, మరమ్మతులు చేయించి నేటి తరానికి అందుబాటులో ఉంచారు. సీతమ్మ నివాసం పి గన్నవరం మండలం లంకలగన్నవరంలో ప్రధాన రహదారి నుంచి సుమారు కిలోమీటరు దూరంలో ఉంటుంది. సీతమ్మ నివాసం వైపు చూపిస్తూ పర్యాటకశాఖ ఏర్పాటుచేసిన సూచిక శిథిలమైంది. సీతమ్మ నివాసానికి కూతవేటు దూరంలో ఏర్పాటు చేసిన మరో బోర్డు కూడా విరిగిపడంతో ఓ గోడకు నిలబెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ప్రచార బహిరంగ సభల్లో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రకటించారు. నేటి యువతకు ఆదర్శంగా ఉండాలనే లక్ష్యంతో సీతమ్మ పేరును ప్రతిపాదించడాన్ని అప్పుడు అన్ని వర్గాలూ స్వాగతించాయి. చెప్పినట్టుగానే మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై గోదావరి జిల్లాల ప్రజానీకం అంతా సంబరపడుతోంది.

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దా



మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షదాయకం. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు. సీతమ్మ నివాసాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. మా కుటుంబం తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. పి.గన్నవరం అక్విడెక్టుకు అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వమే సీతమ్మగా నామకరణం చేసి ప్రత్యేక గౌరవం ఇచ్చింది. మళ్లీ ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉంది.

- డొక్కా భీమవెంకట కామేశ్వరరావు, సీతమ్మ ఐదో తరం వారసుడు

జిల్లాలో తహశీల్దార్లు రిలీవ్

రేపోమాపో 17 మంది కొత్త తహశీల్దార్లు నియామకం

రాజమహేంద్రవరం, జూలై28(ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో ఆయా జిల్లాల తహశీల్దార్లను వేర్వేరు జిల్లాలకు బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికలు పూర్తయిపోవడం, కొత్త ప్రభుత్వం అధికారం వచ్చి సుమారు 48 రోజులు దాటడంతో కొద్దిరోజుల కిందట ప్రభుత్వం తహశీల్దార్లు గతంలో పనిచేసిన జిల్లాలకే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. జిల్లా నుంచి 17 మంది తహశీల్దారులు కృష్ణా జిల్లాకు వెళ్లగా, కృష్ణా నుంచి ఇక్కడకు 17మంది వచ్చిన సంగతి తెలిసిందే. వీరిని వారంరోజుల కిందటే రిలీవ్ చేయాలి. వరదల కారణంగా వారిని ఇంతవరకూ రిలీవ్ చేయలేదు. కానీ ఎలానూ తమ జిల్లాలకు వెళ్లిపోతామనే కారణంతో తహశీల్దారులు అందరూ మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారు. పైగా ఫైళ్ల కదలిక కూడా తగ్గిపోయింది. ఈనేపథ్యంలో వీరందనీ రిలీవ్ చేస్తూ కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. బహుశా కృష్ణా జిల్లాలో కూడా రిలీవ్ చేస్తే సోమవారం వారంతా జిల్లా కలెక్టరేట్‌లో రిపోర్ట్ చేసే అవకాశం ఉంది. అప్పుడు కలెక్టర్ ఏ మండలానికి ఎవరిని పంపించాలో నిర్ణయం తీసుకుని, అక్కడకు పంపిస్తారు. ప్రస్తుతం రిలీవ్ అయిన తహశీల్దార్లు తమ బాధ్యతలను డీటీలకు అప్పగించారు.

నేడు కలెక్టరేట్‌లో మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్

రాజమహేంద్రవరం రూరల్, జూలై 28: జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఈనెల 29న సోమవారం మీకోసం ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లోను, డివిజన్ స్థాయిలలోను, మునిసిపల్, మండల స్థాయిలలో ఆయా ప్రధాన కార్యాలయాల్లో సంబంధిత శాఖల అధికారులు అందుబాటు ఉండి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్టు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

గోదావరి వరదల పెరుగుదలతో కట్టుదిట్టమైన భద్రత

ప్రతి ఘాట్‌కు ఒక కానిస్టేబుల్ పహారా.. రేవుల్లోకి రాకుండా చర్యలు



రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: గోదావరి వరదల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని గోదావరి రేవుల్లో పోలీస్‌శాఖ, నగరపాలక సంస్థ, పురపాలకసంఘం, ఆయా మండలాల రెవెన్యూ, గ్రామ పంచాయతీశాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లుచేశారు. ముఖ్యంగా గోదావరి వరదల ముంపు ప్రాంతాల్లో అధికార యంత్రాంగం చాలా అప్రమత్తంగా ఉంది. సీతానగరం మొదలుకొని తూర్పుగోదావరి జిల్లా పరిధిలో గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలపై అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటికే రాజమహేంద్రవరం గోదావరి లంకల్లో నివాసం ఉండే సుమారు 400 మందిని పునరావాస కేంద్రాలకు అధికారులు తరలించి వారం రోజులు గడిచింది. ఇంకా గోదావరి వరద ఉధృతి తగ్గకపోవడంతో స్థానిక చందాసత్రం, మునిసిపల్ కళ్యాణ మండపాలలో వారికి భోజన వసతి సదుపాయాలు కొనసాగిస్తున్నారు. సీతానగరం, బొబ్బిలంక, వెంకటనగరం, కాతేరు, రాజమహేంద్రవరం, ధవళేశ్వరం వరకు గోదావరి గట్టు వెంబడి నదిలోకి మార్గాలు ఉన్న వాటిలో ప్రమాదభరితంగా ఉన్నవాటిని మూసివేశారు. ప్రతి ఘాట్‌లో ఒక కానిస్టేబుల్‌ను ఏర్పాటుచేయడంతో వారు పహారా కాస్తున్నారు. రేవులలోకి ఎవ్వరిని అనుమతించకుండా కట్టుదిట్టం చేశారు. గోదావరి రేవులలో ప్రమాద స్థాయిలో ప్రవాహం ఉండడంతో వాటిని తిలకించేందుకు వచ్చే ప్రజల సంఖ్య ఎక్కువవుతోంది. అయితే రేవుల వెలుపల ఏర్పాటుచేసిన బారికేడ్ల నుంచి గోదావరి వరద ప్రవాహాన్ని తిలకిస్తున్నారు. ముఖ్యంగా గోదావరి నదికి ఉన్న రోడ్డుకంరైలు బ్రిడ్జి, ఇతర బ్రిడ్జిల నడుమ వేగంగా సాగుతున్న వరద నీటిని గోదావరి తీరం నుంచి ప్రజలు తిలకిస్తున్నారు.



హోంమంత్రి అనితను కలిసిన జిల్లా ఎస్పీ

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత జిల్లాలో ముంపు ప్రాంతాల పర్యటకు వచ్చిన నేపథ్యంలో ఆదివారం కొవ్వూరు డివిజన్‌లో జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ మర్యాదపూర్వకంగా కలిశారు. హోం మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఆమె తొలిసారిగా జిల్లాకు వచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రుల బృందంలో ఆమె ఉన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ మంత్రి అనితను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

కూలిన బతుకులు

గండేపల్లి శివారు మురారి వద్ద ఘోర ప్రమాదం



అన్నదమ్ముల మృతదేహాలు

- బైక్‌పై నుంచి అదుపుతప్పి పడిపోయిన తల్లి, ముగ్గురు కుమారులు
- వారిపై నుంచి దూసుకుపోయిన గుర్తు తెలియని వాహనం
- ముగ్గురు కుమారులు అక్కడికక్కడే మృతి
- తల్లికి తీవ్రగాయాలు..ఆస్పత్రికి తరలింపు

7లో

'కూలి'న బతుకులు

- కూలీ కోసం వెళుతూ కానరాని లోకాలకు..
- మురారిలో ఘోర రోడ్డు ప్రమాదం
- తల్లి పరిస్థితి విషమం.. ముగ్గురు కుమారులు మృతి
- బైక్ అదుపు తప్పి పడిపోవడంతో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన వైనం
- మృతులు భీమవరం మండలం తాడేరు గ్రామవాసులు

గండేపల్లి, జూలై 28: కూలీ పనులు చేసుకుంటే కానీ పూటగడవని కుటుంబాన్ని మృత్యువు కబళించేసింది. కూలీ పనులకు వెళ్లి తిరిగి సొంతూరుకు వస్తుండగా మృత్యువు గుర్తుతెలియని వాహన రూపంలో వచ్చి ముగ్గురినీ బలితీసుకోగా మరో మహిళ అపస్మారక స్థితికి చేరుకుంది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. పశ్చిమగోదావరిజిల్లా భీమవరం మండలం తాడేరు గ్రామానికి చెందిన నంగలం దుర్గ తన కుమారులైన నంగలం రాజు(20), నంగలం యేసు(18), నంగలం అఖిల్(10) సొంతూరులో ఉపాధి లేక నర్సీపట్నం ఏరియా కుంతలం గ్రామానికి ఈనెల 17న ఉపాధి నిమిత్తం పామాయిల్ గెలలు కోయడానికి వెళ్లారు. అక్కడ పది రోజులపాటు పనిచేసుకుని తిరిగి తమ సొంతూరుకు శనివారం సాయంత్రం 6.30కు తల్లితో పాటు ముగ్గురు కుమారులు పల్సర్‌బైక్‌పై బయలుదేరారు. అయితే గండేపల్లి మండలం మురారి గ్రామశివారునకు వచ్చేసరికి ప్రమాదం జరిగింది. అప్పటికే చినుకులు పడడంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడగా గుర్తుతెలియని వాహనం వారి మీద నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు కుమారులు అక్కడికక్కడే మృతి చెందడంతో మహిళ తీవ్ర గాయాలపాలైంది. ఈవిషయం హైవే మొబైల్ సిబ్బంది రాముకు తెలియగానే వెంటనే గండేపల్లి ఎస్‌ఐ ఎన్.రామకృష్ణ, జగ్గంపేట సీఐ ఎస్.లక్ష్మణరావుకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన సీఐ, ఎస్‌ఐ, పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలపాలైన దుర్గను 108లో రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడే పడి ఉన్న మృతదేహాలను పరిశీలించి ప్రమాద ఘటనపై సమాచారం సేకరించి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. మృతదేహాలను రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి సీఐ ఎస్.లక్ష్మణరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఈప్రమాద ఘటన చూసిన స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఒకేసారి మృతి చెందడంతో ఆ దారిలో వెళ్లేవారు సైతం చింతించారు. రెక్కాడితేకాని డొక్కాడని ఈకుటుంబం సొంతూరులో ఉపాధి కరువై వేరే ప్రాంతానికి పనికి వెళ్లి తిరిగొస్తుండగా మృత్యుఒడిలోకి చేరిపోవడం అక్కడ అందరినీ కంటతడి పెట్టించింది.


సంఘటనా స్థలంలో మృతిచెందిన నంగలం రాజు, నంగలం ఏసు, నంగలం అఖిల్



ప్రమాదఘటనపై విచారణ చేస్తున్నాం: జగ్గంపేట సీఐ

ఈప్రమాద సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ వేగవంతం చేశాం. పల్సర్ బైక్ వర్షానికి అదుపుతప్పి ప్రమాదం జరిగి ఉండవచ్చు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చే గుర్తుతెలియని వాహనం వీరిని ఢీకొట్టి ఉండవచ్చు. దీనిపై పూర్తిస్థాయిలో నిర్ధారించాల్సి ఉంది. తొందరగా విచారణ చేసి వాహనాన్ని పట్టుకుంటామని, జాతీయరహదారి వెంబడి సీసీ ఫుటేజీలు పరిశీలిస్తున్నామని సీఐ అన్నారు.

తాడేరులో విషాదం


మృతులు నంగలం రాజు, నంగలం ఏసు, నంగలం అఖిల్

భీమవరంరూరల్, జూలై 28: కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మురారి గ్రామశివారులో జరిగిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కుమారులు, వారి తల్లికి గాయాలైన ఘటనతో భీమవరం రూరల్ తాడేరులో విషాదచాయలు నెలకొన్నాయి. గ్రామానికి చెందిన నంగలం కోటయ్య కుటుంబం కాయకష్టాన్ని నమ్ముకుంది. ఎక్కువగా తాపీ పనులకు వెళ్లి జీవనం సాగిస్తుంటారు. 365 రోజులపాటు ఎక్కడ ఏపని ఉన్నా ఆ కుటుంబం వెళ్లిపోతోంది. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో పామాయిల్ గెలులు కోసేందుకు వెళ్లి పది రోజుల అనంతరం శనివారంరాత్రి తాడేరు వస్తుండగా ప్రమాదం జరిగింది. ఈసారి కోటయ్య మినహా భార్య దుర్గ, ముగ్గురు కుమారులు నర్సీపట్నం వెళ్లారు. రెప్పపాటులో తనువు చాలించారు. కోటయ్య భార్య దుర్గ గాయాలపాలైంది. ముగ్గురు కుమారులు ప్రాణాలు కోల్పోవడంతో ఆ తండ్రి తల్లడిల్లిపోతున్నారు. చిన్నకుమారుడు అఖిల్ భీమవరంలోని గునుపూడి ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు తమ బిడ్డను పని వద్దకు తీసుకుపోతుంటారు. ఈసారి పాఠశాలకు వెళ్లకుండా అఖిల్ తన తల్లి దుర్గతో నర్సీపట్నం వెళ్లి ప్రమాదంలో దుర్మరణం పొందాడు. తల్లిదండ్రులు కోటయ్య, దుర్గలకు తీరని కడుపుకోత మిగిలింది. పాఠశాలకు వెళ్లి ఉంటే అఖిల్ ప్రాణాలతో మిగిలేవాడంటూ తాతయ్య నంగలం కృష్ణమూర్తి కన్నీటి పర్యంత మవుతున్నారు.

31న ఐసీపీ కోర్సుల్లోని సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

- మూడు విభాగాల్లో మిగిలిన సీట్ల భర్తీ
- హాజరుకానున్న ఇన్‌చార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ

జేఎన్టీయూకే, జూలై 28: ఇంటర్నేషనల్ కొలాబొరేటివ్ ప్రోగ్రాం(ఐసీపీ) కోర్సులలోని సీట్లు, ఎన్ఆర్ఐ సీట్ల భర్తీకి సంబంధించిన రెండో దశ కౌన్సెలింగ్‌ను బుధవారం జేఎన్టీయూకేలోని సెనేట్‌హాల్లో నిర్వహించనున్నట్లు వర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏఎం ప్రసాద్ తెలిపారు. ఎఫ్‌యూఏఆర్ డైరెక్టర్ శివనాగరాజు, యూసీఈకే ప్రిన్సిపాల్ ఎంహెచ్ఎం కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కౌన్సెలింగ్‌లో ఇన్‌చార్జి ఉపకులపతి కేవీఎస్‌జీ మురళీ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారన్నారు. ఈకోర్సుల్లో చేరిన విద్యార్థులు మొదటి మూడేళ్లు కాకినాడ జేఎన్టీయూకేలోనూ, చివరి మూడేళ్లు బీటీహెచ్ స్వీడన్‌లోనూ చదవాల్సి ఉంటుందన్నారు. అయితే 4వ ఏడాది కోర్సును బీటీహెచ్‌లో పూర్తిచేశాకా ప్రోగ్రాంనుంచి వైదొలిగే అవకాశం ఉందని తెలిపారు. సీఎస్ఈ, ఏఐఎంఎల్, ఈసీఈ కోర్సులలో మొత్తం 60సీట్లు ఉండగా ఈనెల 18న నిర్వహించిన మొదటి దశ కౌన్సెలింగ్‌లో సీఎస్ఈలో 5, ఏఐఎంఎల్‌లో 12, ఈసీఈలో 2సీట్లు భర్తీ అయ్యాయన్నారు. మిగిలిన సీట్ల భర్తీకి సంబంధించిన రెండో దశ కౌన్సెలింగ్‌ను ఈనెల 31 నిర్వహిస్తామని తెలిపారు.

సత్యదేవుడి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

అన్నవరం, జూలై 28: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి కుటుంబసభ్యులతో స్వామిని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారికి ఆలయ పీఆర్వో కృష్ణారావు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా పీఆర్వో స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.


సత్యదేవుడి దర్శనానంతరం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి

ఆకతాయిల దాడిలో ఒకరి మృతి

- మరో ముగ్గురికి గాయాలు
- లోవ వెళుతున్న భక్తులపై తూరంగి వద్ద అల్లరిమూక దాడి ఘటన

అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ సోమిదేవరపాలెం నుంచి తలుపులమ్మలోవ వెళుతున్న భక్తుల బృందంపై అల్లరిమూక దాడి చేసిన ఘటనలో ముమ్మిడివరం నగర పంచాయతీ సోమిదేవరపాలెం చిన ఉందుర్తిపేటకు చెందిన ఒక వ్యక్తి మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డ సంఘటన శనివారం అర్ధరాత్రి జరిగింది.


గాలిదేవుడు మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు, ఇన్‌సెట్‌లో గాలి దేవుడు (ఫైల్)

కాకినాడ క్రైం/ముమ్మిడివరం, జూలై 28 ఆకతాయిల దాడిలో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురు గాయాలపాలైన సంఘటన శనివారం అర్ధరాత్రి కాకినాడలో చోటుచేసుకుంది. ఆదివారంరాత్రి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాకినాడ ఎస్‌డీపీవో డాక్టర్ హనుమంతురావు వెల్లడిస్తున్న వివరాలిలా ఉన్నాయి. డాక్టర్ అంబేద్కర్ కోనసీమజిల్లా ముమ్మిడివరం మండలం సోమదేవరపాలెం పంచాయతీ సూరయ్య చెరువు గ్రామానికి చెందిన సుమారు 10 మంది కలిసి తలుపులమ్మ అమ్మవారి దర్శనార్థం శనివారం రాత్రి టాటా మ్యాజిక్ వాహనంలో బయలుదేరారు. ఆ వాహనం అర్ధరాత్రి 12 గంటల సమయంలో కాకినాడ, జగన్నాధపురం, మునసబుగారి సెంటరు శివాలయం వద్దకు వచ్చేసరికి ముగ్గురు ఆకతాయిలు బైక్‌పై వచ్చి టాటా మ్యాజిక్ వాహనాన్ని అడ్డగించారు. అందులో బైక్ పైన ఉన్న వ్యక్తి ముందు సెంటర్‌లో మా వాహనాన్ని ఢీ కొట్టి వచ్చింది మీరే కదా అంటూ వారిపై విరుచుకుపడ్డారు. మాకు తెలియదు అని చెబుతున్నా వినకుండా మీతోపాటు మరో రెండు వాహనాలు ఉంటాయి అని అంటూ ఎవరికో ఫోన్ చేశారు. దాంతో మరి కొద్దిసేపటికి మరో నాలుగు బైక్‌లతో అక్కడకి చేరుకున్నాయి. అనంతరం వారు రాళ్లతో టాటా మ్యాజిక్ వాహన అద్దాలు పగులగొట్టారు. వాహనంలో ఉన్నవారు బయటకు పరుగులు తీయగానే ఆ ఆకతాయిలు పరుగులు పెడుతున్న వారిని రాళ్లతో విచ్చక్షణా రహితంగా కొట్టి పరారయ్యారు. అది గమనించిన స్థానికులు క్షతగాత్రులను ఆటోలో జీజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో చెట్ల గాలిదేవుడు (46) మృతి చెందాడు. క్షతగాత్రుల్లో ఉందుర్తి సాయిరామకృష్ణ, ఉందుర్తి వెంకటకుమారస్వామి, మట్టపర్తి నాగేశ్వరరావు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. బాధితుడు చెట్ల శ్రీరామచరణ్ సూర్యతేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టి ఆదివారం 10 మంది నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో స్థానిక జగన్నాధపురంనకు చెందిన 19ఏళ్ల గన్నె దిలీప్, చేశెట్టి ఆనందకుమార్, పినపోతు దుర్గాప్రసాద్, కొడబాల రాజు, కాలాడి కార్తిక్, 20 ఏళ్ల కర్రి వెంకటదుర్గారావు, 24 ఏళ్ల కామాడి లోకేష్, 23 ఏళ్ల బుట్టల విజయ్, 19 ఏళ్ల బొడ్డు మణికంఠ, 20 ఏళ్ల దారపు వెంకటదుర్గారావు ఉన్నారు. వీరిలో ఒకరు మైనర్ కావడంవల్ల అతన్ని జువైనల్ హోం కు తరలించనున్నట్లు ఎస్‌డీపీవో తెలిపారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ వి.సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిసున్న ఎస్‌డీపీవో డాక్టర్ హనుమంతురావు

ఉందుర్తిపేటలో విషాదం

ఆషాడమాసం చివరి ఆదివారం తలుపులమ్మలోవలో అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకుందాం అని ఎంతో సరదాగా బయలుదేరిన భక్తుల బృందానికి అల్లరిమూకల దాడితో విషాదం మిగిల్చింది. శనివారం రాత్రి సోమిదేవరపాలెం చిన ఉందుర్తిపేటకు చెందిన డ్రైవర్‌తోపాటు పదమూడు మంది టాటా మేజిక్ వాహనంలో లోవ బయలుదేరారు. మార్గమధ్యంలో అర్ధరాత్రి 12 గంటల సమయంలో అల్లరిమూక దాడిలో చేట్ల గాలిదేవుడు మృతిచెందగా టాటా మేజిక్ వ్యాను డ్రైవర్‌తోపాటు ముగ్గురు గాయపడ్డారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. గాలిదేవుడు ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుని జీవనం సాగిస్తున్నాడు మృతుడి భార్య నూకరత్నం ఆశ కార్యకర్తగా పనిచేస్తుంది. ఇద్దరు కుమారుల్లో పెద్దకుమారుడు నితిన్ పూర్తిగా దివ్యాంగుడు. రెండో కుమారుడు శ్రీరామ్‌కు వివాహమైంది. గాలిదేవుడు, భార్య నూకరత్నం, నితిన్‌లు కలిసి జీవిస్తున్నారు. ఆ కుటుంబానికి మృతుడే ఆధారం. అందరితో ఎంతో కలివిడిగా ఉంటూ అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఎవరికి ఏ చిన్న ఆపద వచ్చినా వారికి అడ్డుపడుతూ ఉండే గాలిదేవుడు అల్లరి మూక చేతిలో మృత్యువాతకు గురవడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. గాలిదేవుడు మృతితో కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు. దైవ దర్శనానికి వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టిస్తోంది.

ఉడిమూడిలంకలో పడవ బోల్తా

- లంక గ్రామాల్లోకి వాటర్ ప్యాకెట్లు తీసుకువెళ్తున్న పడవ
- పడవలో ప్రయాణిస్తున్న ఆరుగురిలో ఒకరు గల్లంతు
- సురక్షితంగా బయటపడ్డ ఐదుగురు వ్యక్తులు


ఉడిమూడిలంక పడవ బోల్తా ఘటనలో సురక్షితంగా బయటపడ్డ ఐదుగురు వ్యక్తులు


గల్లంతైన చదలవాడ విజయకృష్ణ(ఫైల్)

పి.గన్నవరం, జూలై 28: ఉడిమూడిలంక గ్రామానికి వాటర్ ప్యాకెట్లు తీసుకు వెళ్తున్న పడవ ప్రమాదవశాత్తూ తిరగబడటంతో పడవలో ప్రయాణిస్తున్న ఐదుగురు సురక్షితంగా బయటపడగా ఒకరు గల్లంతయ్యారు. స్థానికులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఉడిమూడిలంక గ్రామం లో తాగునీరు నిమిత్తం అధికారులు వాటర్‌ప్యాకెట్లు తీసుకువెళ్లే క్రమంలో పడవను ఏర్పాటు చేశారు. ఉడిమూడి చింతావారిపేట సమీపంలో ఏటిగట్టు దిగువున గోదావరి నదీపాయలో సుమారు 200వాటర్ ప్యాకెట్ల బస్తాలను ఐదుగురు వ్యక్తులు పడవపై ఎగమతి చేసుకుని అవతలి ఒడ్డుకు బయలు దేరారు. పడవ 20 మీటర్లు ప్రయాణించిన తరువాత నీటిలో సుడులు రావడంతో ఐదుగురు వ్యక్తులు బయపడి పడవను నడిపే వ్యక్తి వద్దకు చేరారు. ఈక్రమంలో పడవ తిరగబడి పడవలో ప్రయాణిస్తున్న ఉడిమూడిలంకకు చెందిన మద్దా మురళి(పడవ డ్రైవర్), ఉడిమూడి శివారు పెదపేటకు చెందిన నేలపూడి యోహాన్, నేలపూడి వెంకటేశ్వరరావు, గిడ్డి ఈశ్వర్(పంచాయతీ వర్కర్), గిడ్డి సత్యనారాయణలు సురక్షితంగా ప్రాణాలతో బయటపడగా చదలవాడ విజయకృష్ణ(27) వరద ఉధృతిలో గల్లంతయ్యాడు. అయితే వారిలో సురక్షితంగా బయటపడిన ఐదుగురు లైఫ్‌జాకెట్లుతో ఉన్నారని విజయకృష్ణ లైఫ్‌జాకెట్టు ధరించలేదని చెబుతున్నారు. ఈత వచ్చిన ఈశ్వర్ విజయకృష్ణకు లైఫ్‌జాకెట్టు ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని వరద ఉధృతిలో గల్లంతయ్యాడని చెబుతున్నారు. కాగా పడవ మునిగిన వెంటనే ఏటిగట్టుపై ఉన్న ఉమ్మితి అంబేడ్కర్ బూరుగులంకరేవులో ఉన్న వారికి సమాచారం అందించాడు. వెంటనే స్పందించి హెడ్‌కానిస్టేబుల్ మురళీకృష్ణ, కంఠంశెట్టి రాజు, చిన్నం శ్రీను, చీకరమిల్లి రామచంద్రరావులు రెండు ఇంజన్ పడవలపై బయలుదేరి వెళ్లారు. సంఘటనా స్థలికి సుమారు రెండు కిలోమీటర్లు దూరం వరకు వరద ఉధృతిలో కొట్టుకుపోయి నదీపాయ చెంతనే తుప్పలను పట్టుకుని వెలాడుతున్న ముగ్గురిని ఒక పడవలో సురక్షితంగా తీసుకురాగా మరో ఇద్దరిని బెల్లంపూడి సమీపంలో నాటుపడవతో ఉన్న స్థానికులు రక్షించి ఎదురుగా వస్తున్న రెండవ పడవకు అప్పగించారు. సురక్షితంగా బయటపడిన ఐదుగురును బూరుగులంక రేవు వద్దకు చేర్చారు. సంఘటనా స్థలానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణతో పాటు ఆర్డీవో జీవివి సత్యనారాయణ, డీఎస్పీ కేవీ రమణ, ఎస్ఐ బి.శివకృష్ణ చేరుకుని సంఘటనా వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే, ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు నాలుగు బోట్లుతో 24 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది నదిపాయ వద్దకు చేరుకుని సంఘటనా స్థలం వద్ద గాలింపు చర్యలు చేపట్టారు.

లైఫ్ జాకెట్లే వారికి లైఫ్‌నిచ్చాయి

నీటిలో ప్రయాణం చేసే సమయంలో లైఫ్ జాకెట్లు ధరించడం ఎంత ముఖ్యమో ఈ సంఘటన రుజువు చేసింది. లైఫ్ జాకెట్లు లేకపోతే ఆ ఐదుగురు కూడా ఆ వరద ఉధృతిలో కొట్టుకుపోయేవారు. లైఫ్‌జాకెట్లు ధరించడంతో వారి ప్రాణాలను వారు రక్షించుకోగలిగారు. బూరుగులంకరేవు వద్ద అధికారులు పదేపదే చెప్తున్నప్పటికీ లంకగ్రామస్తులు కనీసం పట్టించుకోవడంలేదు. అధికారులు పోరు భరించలేక వాటిని కొంతమంది ఒంటిపై వేసుకోవడం మరికొందరూ చేత్తో పట్టుకోవడం వంటి చేష్టలు చేస్తూ ఉంటారు.

కుటుంబ పోషకుడిని కోల్పోయాం: తండ్రి ఆవేదన

రెండు కాళ్లు చచ్చుపడిపోయి ఉన్న కన్న తండ్రికి నిత్యం సేవలు చేస్తు కుటుంబాన్ని మోసే పోషకుడిని కోల్పోయామని చదలవాడ విజయకృష్ణ తల్లిదండ్రులు వెర్రియ్య, పార్వతి రోధిస్తున్నారు. గత ఏడేళ్లుగా మంచంపై ఉన్న తండ్రి వెర్రియ్యకు అన్నీ తానై సేవలు చేస్తున్న ఎదిగొచ్చిన కొడుకు గల్లంతు కావడం ఏమిటని తల్లి పడుతున్న రోదన వర్ణణాతీతం. తండ్రి తరువాత తండ్రిగా రక్షణగా ఉన్న అన్నయ్య గోదావరిలో గల్లంతు కావడంపై చెల్లి కళ్యాణి ఆవేదన చూపరులను సైతం కంటతడి పెట్టించింది. విజయకృష్ణ బి-టెక్ పూర్తిచేసి తండ్రి కోసం బయటకు వెళ్లలేక స్థానికంగా వరి చేల్లో దమ్ములు, పంచాయతీ, రెవెన్యూ అధికారులవద్ద రోజు వారి కూలీకి పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకుంటూ ఉంటాడు.

ఎగువన తగ్గుతూ.. దిగువన పెరుగుతూ..

- ధవళేశ్వరం వద్ద 15.80అడుగులకు గోదావరి నీటి మట్టం
- 16,14,844 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల

ధవళేశ్వరం, జూలై 28: పది రోజులుగా పెరుగుతూ తగ్గుతూ ఉధృతంగా ప్రవహించిన గోదావరి ఎగువ నుంచి వస్తున్న వరద నీరు తగ్గుతూ ఉండడంతో ధవళేశ్వరం వద్ద ఆదివారం మధ్యాహ్నం వరకు ఆపై నిలకడగా కొనసాగుతోంది. సోమవారం ఉదయానికి నీటి మట్టంలో తగ్గుదల నమోదుకావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువున భద్రాచలం వద్ద 53.90అడుగుల వరకు, ధవళేశ్వరం వద్ద 15.80అడుగల వరకు అత్యధికంగా నీటిమట్టం పెరిగి 16లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. ధవళేశ్వరం వద్ద శనివారం అర్ధరాత్రి 14.50అడుగులకు చేరిన నీటి మట్టం ఆదివారం ఉదయానికి 15అడుగులకు పెరిగింది. ఆపై మరింత వేగంగా పెరిగిన నీటి మట్టం మధ్యాహ్నం 3గంటలకు 15.70అడుగులకు చేరుకుని నిలకడగా కొనసాగుతోంది. ఈ సమయంలో కాటన్ బ్యారేజ్ ద్వారా అత్యధికంగా 16,14,844 క్యూసెక్కులు సుమద్రంలోకి ప్రవహిస్తుంది. ఎగువున భద్రాచలం వద్ద 3వ ప్రమాదహెచ్చరికను దాటిన నీటి మట్టం శనివారం రాత్రి 11గంటలకు 53.90అడుగుల వరకు పెరిగింది. ఆపై క్రమంగా తగ్గుముఖం పట్టిన నీటి మట్టం 53అడుగుల దిగువకు చేరడంతో 3వ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. ఆపై మరింత వేగంగా తగ్గుతూ ఆదివారం రాత్రి 11గంటల సమయానికి 47.40అడుగులకు చేరుకుంది. రాత్రి 2వ ప్రమాదహెచ్చరికను, సోమవారం నాటికి మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించేదిశగా నీటి మట్టం తగ్గుతూ ఉంది


15అడుగులకు పైగా చేరిన నీటి మట్టాన్ని చూపిస్తున్న సూచీ

- **అప్రమత్తంగా అధికారులు**

ధవళేశ్వరం వద్ద 15.80అడుగుల వరకు నీటి మట్టం పెరగడంతో ఫ్లడ్ సెక్షన్ అధికారులు అప్రమత్తతతో వ్యవహరిస్తూ బలహీన ఏటిగట్లు, అవుట్‌పాల్స్ స్లూయిజ్‌ల వద్ద వరద నియంత్రణ సామగ్రితో అదనపు రక్షణ కల్పిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో గోదావరి నీటి మట్టం తగ్గడం, ధవళేశ్వరం వద్ద నిలకడగా కొనసాగుతుండడంతో అధికారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే 10 రోజులుగా ఏటిగట్లు వరద నీటిలో నాని ఉండడంతో నీటి మట్టం తగ్గే సమయంలో ఆ ఒరవడికి ఏటిగట్టు కోతకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వరదలో జలదీక్ష

- వరద వస్తే రోజుల పాటు నరకయాతనే
- ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పరిహారం ఇచ్చి సురక్షిత ప్రాంతాలకు పంపండి


గోదావరి వరదలో జలదీక్ష చేస్తున్న గ్రామస్తులు

ఎటపాక, జూలై 28: గోదావరికి వరదలు వచ్చే వర్షాకాలం సమయంలో పోలవరం ప్రాజెక్టు ప్రభావంతో ప్రతీఏటా వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇక ఈ బాధలు పడలేమని తమకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పరిహారం ఇచ్చి పునరావాసంగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతూ ఆదివారం ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో గ్రామస్తులు జలదీక్ష నిర్వహించారు. గతంలో వరదలు వస్తే రెండు మూడురోజుల్లో తగ్గుముఖం పట్టేవని, ప్రస్తుతం వరదలు వస్తే వారం, పది రోజులపాటు వరద తగ్గడంలేదని తెలిపారు. ఈసమయంలో బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయని, ఇలాంటి బాధలు తమకు వద్దని తెలిపారు. గన్నవరం, కృష్ణవరం గ్రామాలను ముంపు జాబితాలోని 41.15 కాంటూరులో చేర్చి, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ గ్రామాల్లోని భూములకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. తమ గోడును ఎన్డీఏ కూటమిలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలకించి, తమకు న్యాయంచేయాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గడ్డం భద్రమ్మ, ఉపసర్పంచ్ కందుకూరి స్వర్ణ, గ్రామపెద్దలు ములిశెట్టి చంద్రశేఖరరావు, కరి నర్సింహారావు, చిన్న శ్రీను, ఎం. సత్యనారాయణ, శ్రీనివాసరావు, పెరమయ్య పాల్గొన్నారు.

ఆదిశంకర్, వనదుర్గమార్గ్‌ల నిర్మాణ పనులను పరిశీలించిన నిపుణుల బృందం

అన్నవరం, జూలై 28: వైసీపీ ప్రభుత్వ హయాంలో హడావిడిగా చేపట్టిన ఆదిశంకర్ మార్గ్, వనదుర్గ మార్గ్‌లను ఆదివారం నిపుణుల బృందం పరిశీలించారు. ముందుచూపు లేకుండా రహదారుల కోసం భవనాలను ఆనుకుని కొండను తవ్వడంవలన వాటికి ఏమైనా ప్రభావం ఉంటుందా ఒకవేళ ఉంటే నివారణకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో దేవదాయశాఖ ప్రత్యేక కమిటీ సూచనలతో ఈవో రామచంద్రమోహన్ నిపుణుల బృందంకు లేఖ రాయడంతో కాన్పూర్ ఐఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మాధవరావు, స్ట్రక్చరల్ ఇంజనీర్ వీర్రాజులు వీటిని పరిశీలించారు. సహజంగా కొండపై రోడ్డుమార్గం ఏర్పాటు చేసే సమయంలో ఒక వర్షాకాల సీజన్ చూసి అప్పుడు బీటీ రోడ్డును వేయాలి. అప్పటి పరిస్థితుల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణకు పనులు చేపట్టారు. ఆదిశంకర్ మార్గ్‌ను ఆనుకుని సీఆర్వో కార్యాలయం ఒక పక్క, మరోపక్క లోయ ఉండడంతో వీటికి రక్షణ చర్యలపై పరిశీలన చేశారు. వనదుర్గ మార్గ్ ఏర్పాటు వలన ప్రసాదం తయారీభవనం, దాత నిర్మించిన డార్మెటరీ భవనాలకు కలిగుతున్న ఇబ్బందులపై పలు సూచనలు చేశారు. వనదుర్గ మార్గ్ ఏర్పాటువలన భవనాలకు ఎటువంటి ప్రమాదం లేదని మైనర్‌గా కొన్ని పనులు చేపట్టాల్సిఉంటుందని సూచించారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నరసింహారెడ్డి, బాల మురళీలు వీరివెంట ఉన్నారు. మూడురోజుల్లో దీనిపై లిఖితపూర్వక నివేదికను అందజేస్తామని నిపుణుల బృందం పేర్కొన్నారు.


ఆదిశంకర్ మార్గ్‌ను పరిశీలిస్తున్న నిపుణుల బృందం

90వేల ప్యాకెట్ల సత్యదేవుడి ప్రసాదం విక్రయాలు

సత్యదేవుడి చెంత అమృతతుల్యంగా లభించే స్వామివారి గోదుమరవ్వ ప్రసాదం కొనుగోలు కోసం ఆదివారం తలుపులమ్మలోవ నుంచి తిరుగు ప్రయాణంలో తమ స్వస్థలాలకు వెళ్లే భక్తులు అధికసంఖ్యలో విచ్చేశారు. కొండదిగువ తొలిపావంచా జాతీయరహదారిపై ఉన్న రెండు నమూనాలయాల వద్ద ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి విక్రయించారు. కొండపైన, కొండదిగువ, జాతీయరహదారిపై ఉన్న కౌంటర్లలలో సుమారు 90వేల ప్యాకెట్లను విక్రయించినట్లు ప్రసాదం విభాగ అధికారులు పేర్కొన్నారు.

మరిడమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు


ప్రత్యేక అలంకరణలో మరిడమ్మ.. దర్శనానికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం, జూలై 28: కాకినాడ జిల్లా పెద్దాపురంలో మరిడమ్మ జాతరకు నాల్గవ ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామునుంచే అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ చేభ్రోలు రామ్మోహనరావు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బారికేడ్లు, క్యూలైన్లలో భక్తుల సౌకర్యం కోసం పలు ఏర్పాట్లు చేశారు. అలాగే పలు స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు, చంటి పిల్లలకు పాలు, పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. పెద్దాపురం డీఎస్పీ లతాకుమారీ పర్యవేక్షణలో సీఐ రవికుమార్, ఎస్సై వెలుగుల సురేష్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. సుమారు 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలియచేశారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

- మరొకరికి గాయాలు

కడియం, జూలై 28: కడియం మండలం కడియపుసావరం గ్రామంలో విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతిచెందగా మరొకరికి గాయాలయ్యాయి. పోలీసులు వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దిడ్ల రమేష్ (38) సౌండ్‌సిస్టం నిర్వహిస్తుంటాడు. శనివారం సాయంత్రం స్థానిక ఆలయంవద్ద జరిగే కార్యక్రమానికి సౌండ్‌సిస్టం ఏర్పాటు చేశారు. కార్యక్రమం అనంతరం సౌండ్‌సిస్టం విప్పుతుండగా అతని వద్ద పనిచేస్తున్న ఎం.రాజు వైరును చేతికి చుట్టుకుంటూ వస్తుండగా సౌండ్‌గొట్టాల వైరు చివరిబాగం కరెంటు పోల్ విద్యుత్‌వైరుకు తగిలింది. దీంతో రాజు షాక్‌కు గురయ్యాడు. ఇది గమనించిన రమేష్.. రాజును విడిపించే ప్రయత్నం చేయగా అతడు కూడా విద్యుత్‌షాకుకు గురయ్యాడు. ఈ ఘటనలో రమేష్ తీవ్రంగాను, రాజు స్వల్పంగాను గాయపడ్డారు. రాజును కడియం సీహెచ్‌సీకి, రమేష్‌ను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా రమేష్ మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారని పోలీసులు తెలిపారు. రాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ టి.కృష్ణసాయి తెలిపారు.

అంగన్‌వాడీ ఆయా ఆత్మహత్యాయత్నం

నల్లజర్ల, జూలై 28: మండలంలోని అచ్చన్నపాలెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఆయా ఉన్నమట్ల కళ్యాణి కూటమి నాయకుల వేధింపులతో ఆత్మహత్యాయత్నం చేసినట్టు భర్త ఆంజనేయులు తెలిపారు. కూటమి నాయకుల ఒత్తిడితో ఐసీడీఎస్ అధికారులు బలవంతంగా తన భార్యకు శనివారం మెమో జారీ చేశారని, దీనితో మనస్తాపం చెందిన తన భార్య, తాను ఇంటి వద్ద లేని సమయంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా నల్లజర్ల పీహెచ్‌సీకి తీసుకెళ్లగా మెరుగైన వైద్య నిమిత్తం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు ఆంజనేయులు చెప్పారు.

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఏజెన్సీ సమాచారం

కుటుంబానికి రూ.3 వేలు వంతున నష్ట పరిహారం

- వరద ముంపును గుర్తించేందుకు డ్రోన్ కెమెరా కొనుగోలు చేస్తాం
- అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

చింతూరు, జూలై 28 : వరద బారిన పడిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో కలెక్ట ర్ విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. చింతూరు డివిజన్‌లోని చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం, ఎటపాక మండలాల్లో 191 హాబిటేషన్లకు చెందిన 83,314 మంది వరద బారిన పడ్డారన్నారు. వరద బారిన పడిన ప్రతి కుటుంబానికి గతంలో రెండేసి వేలు వంతున ఆర్థిక సహకారం ఇచ్చామని, సీఎం చంద్రబాబు రూ.3వేలు వంతున పరిహారం చెల్లించాల్సిందిగా ఉత్వర్వులు జారీ చేశారన్నారు. ఇప్పటికే ప్రతి కుటుంబానికి 25 కేజీల వంతున బియ్యం, కిరోసిన్, వంటనూనె, ఇతరత్రా నిత్యావసర వస్తువులను అందజేశామన్నారు. ఎవరికైనా బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందని పక్షంలో వెంటనే సమాచారం ఇవ్వాలని అటువంటి వారికి వెనువెంటనే ఆయా నిత్యావసర వస్తువులను అందజేస్తామన్నారు. అందజేయడం వరద తగ్గిన అనంతరం ప్రతి గ్రామంలో సర్వే చేపట్టి ఇళ్ళ డ్యామేజీతోపాటు పంట నష్టం వివరాలను సేకరించాలన్నారు. ముంపు ప్రభావం ప్రతి గ్రామంలోనూ తమకు పరిహారం, పునరా వాసం కల్పించాలని, ఏటేటా వరద బాధలు పడలేకపోతున్నా మన్నామంటూ వాపోతున్నారన్నారు. ఈ మేరకు ఒక సమగ్ర సర్వే చేపట్టి ప్రభుత్వానికి ఒక నివేదికను అందజేస్తామన్నారు. ముంపుతో 54రహదారులు ముంపులోనే ఉన్నాయని తెలిపారు. శానిటేషన్, మెడకల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తాగు నీటి ఇక్కట్లు లేకుండా తాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలకుగాను రూ.5కోట్ల నిధులు కేటాయించామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య, పోలవరం ప్రత్యేక కలెక్టర్ సరళా వందనం పాల్గొన్నారు.

జల దీక్ష



చింతూరులో జల దీక్ష చేస్తున్న ముంపు బాధితులు

చింతూరు, జూలై : ముంపు బాధితులు ఆదివారం చింతూరు లో జల దీక్ష చేశారు. ఏటేటా వరదల కారణంగా తాము నష్టపోతున్నామంటూ చింతూరుకు చెందిన వరద బాధితులు వాపోయారు. తమకు పోలవరం పునరావాసం, పరిహారం చెల్లిస్తే తాము ఇక్కడ నుంచి తరలివెళతామంటూ వారంతా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య దీక్ష చేస్తున్న వారివద్ద వెళ్ళారు. ఈ మేరకు బాధితులు తాము పడుతున్న కష్టాలను పిఓకి వివరించారు. ముంపు నివేదికతో పాటు ఇక్కడి ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి నివేదిక రూపంలో తీసుకెళతామని పిఓ హామి ఇచ్చారు.దీంతో వారంతా దీక్షను విరమించారు.

ఇళ్లను ముంచెత్తిన గోదావరి

ఎటపాక, జూలై 28: ఎటపాక మండలంలో పలు గ్రామాలు ఇంకా వరద ముంపులో ఉన్నాయి. ప్రధానంగా గన్నవరం ప్రధాన రహదారి పక్కనే నివసిస్తున్న మత్స్యకారుల ఇళ్లతోపాటు. నందిగామ, గొల్లగూడెం, ఎర్రగట్టు, మురుమూరు, నల్లకుంట, గౌరిదేవిపేట గ్రామాలు ముంపుబారినపడ్డాయి. దాంతో ముంపు గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలైన పునరావాస కేంద్రాలకు తరలిపోయారు. గోదావరి వరద శనివారం రాత్రి 9గంటలకు 53.1 అడుగుల వరకు పెరిగి, అర్ధరాత్రి నుంచి నెమ్మదిగా తగ్గుముఖం పట్టింది. ఆదివారం సాయంత్రం 6 గంటలకు 49 అడుగులకు తగ్గింది. దాంతో కాస్త ముంపు తగ్గింది. భద్రాచలం-కూనవరం రోడ్‌లో రహదారి పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. జిల్లా జాయింట్ కలెక్టర్ డా క్టర్ ఎంజే అభిషేక్‌గౌడ్ గోదావరి వరదలో ముంపు గ్రామాలను సందర్శించారు. నల్లకుంట, నందిగామ, మురుమూరు గ్రామాలకు బోటులో వెళ్లి, వరదబాధితులను పరా మర్శించారు ప్రభుత్వపరంగా బాధితులకు అందుతున్న సాయంను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పారిశుధ్య చర్యలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని చెప్పారు. వరద బాధితులకు నిత్యావసరాలు అందకుంటే వెంటనే పంపిణీ చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.

గ్రామాలు జలమయం

కూనవరం, జూలై 28: మండలంలో మరోసారి గోదావరి ఉప్పొంగింది. దీంతో సుమారు 23 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోగా మరికొన్ని గ్రామాలు నీట మునిగాయి. మండలంలోని 936 కుటుంబాలు పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్నారు. వీరిలో శబరిబెల్టులో 614, గోదావరి బెల్టులో 367 కుటుంబాలు ఉన్నాయి. మరికొన్ని గ్రామాల ప్రజలు అడవుల్లోకి వెళ్లి తలదాచుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. కూనవరంలో 56అడుగుల గోదావరి ప్రమాదస్థాయిలో ప్రవహించి ఆదివా రం మధ్యాహ్నం నుంచి తగ్గడం ప్రారంభించింది. వచ్చిన వరదకు శబరి బ్రిడ్జి నీటమునిగింది. మండలంలోని శబరికొత్తగూడెం, కూనవరం, టేకులబోరు, పంద్రాజుపల్లి, తాళ్లగొమ్ము తదితర గ్రామాలు పూర్తిగా జలమయమయ్యాయి. ముంపునకు గురైన గ్రామాల్లో నిత్యావసర వస్తువులను శరవేగంగా పంపిణీ చేశారు. మరో రెండు గ్రామాలకు మాత్ర మే బియ్యం సరఫరా చేయాల్సి ఉంది. 8519 రేషన్‌కార్డులున్న వారికి, 1459 కుటుంబాలకు రేషన్‌కార్డులు లేకపోయిన బియ్యం, కిరోసిన్, బంగాళాదుంపలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు..

గోదావరి ఉగ్రరూపం

దేవీపట్నం, జూలై 28: గత పది రోజుల నుంచి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరి పెరుగుతూ, తగ్గుతూ ఉండేది. గత రెండు రోజుల క్రితం ఎగువ జలాశయాల నీరు గోదావరిలోకి రావడంతో భద్రాచలం వద్ద 3వ ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో గోదావరి పరీవాహక ముంపు ప్రాంతాలకు భారీగా వరదనీరు చేరి ఉప్పొంగి ప్రవహిస్తోంది. పోశమ్మగండివద్ద గత నాలుగురోజులు క్రితమే అమ్మవారి ఆలయం పూర్తిగా నీటమునిగింది. సీతపల్లి తదితర వాగులకు గోదావరి నీరు ఎగబడడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఏకధాటిగా కురవడంతో జనజీవనం స్తంభించింది.

పునరావాస కేంద్రాల్లోనే వరద బాధితులు

వరరామచంద్రాపురం, జూలై 28: గడసిన వారం రోజు లుగా గోదావరి వరదల నేపథ్యంలో కొన్ని గ్రామాల వరద బాధితులు బిక్కు, బిక్కు మంటూ పునరావాస కేంద్రాలలోనే తలదాసుకుంటున్నారు. ఒకపక్క వర్షం మరోపక్క చీకటి, ఎటునుంచి ఏ విషపురుగు వస్తుందో అయోమయ పరిస్థితు ల్లో కాలం గడుపుతున్నారు. గడసిన నాలుగేళ్లుగా వరద బాధితుల బాధలు వర్ణనాతీరం. వారం రోజులుగా గోదావరి వరదలు దోబూచులాట ఆడుతుంది. దాదాపుగా 40 గ్రా మాలకు పైగానే వారం రోజులుగా రాకపోకలు నిలిచిపో యాయి. మండలంలోని శ్రీరామగిరి, జీడిగుప్ప, ములకపల్లి, కల్తునూరు తదితర గ్రామాల వరద బాధితులు గుట్టలపైనే నివాసముంటున్నారు. వరద బాధితులకు ప్రభుత్వం ద్వార వచ్చే నిత్యావసర సరకులు, టార్పాలిన్స్ అధికారులు మండ ల టీడీపీ నాయకులు పంపిణీ చేస్తున్నారు. మండల కేంద్రంలోని వడ్డిగూడెం కాలనీ, రాజుపేట కాలనీ వీఆర్‌పురంకాలనీ మునిగింది. వరదలపై ఎప్పటికప్పుడు అధికారులు నాయకులు పర్యవేక్షిస్తూ బాధితులను పరామర్శిస్తున్నారు.

వాహనాల తనిఖీ, దారి మళ్లింపు

మోతుగూడెం, జూలై 28: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం లక్కవరం కూడలి వద్ద మోతుగూడెం ఏఎస్‌ఐ సూర్యనారాయణ, పోలీసు సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. సీలేరు నుంచి భద్రాచలం వెళ్లే వాహనాలను తనిఖీ చేసి చింతూరు వరద కారణంగా దారి మళ్లించారు. ఏఎస్‌ఐ సూర్యనారాయణ మాట్లాడుతూ నీటి ఉధృతి కారణంగా ప్రమాద హెచ్చరికలు జారీ చేశామని, జలపాతాల వద్దకు వెళ్లరాదన్నారు.

డ్రైడే, ఫీవర్ సర్వేలో డీఎంహెచ్‌వో తనిఖీ

మోతుగూడెం, జూలై28: ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మోతుగూడెం ఎస్టీకాలనీలో జరుగుతున్న డ్రైడే, ఫీవర్ సర్వే కార్యక్రమంలో డీఎంహెచ్‌వో మజాల్ భాషా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు వహించాలని, మలేరియా వచ్చి గ్రామాల్లో దోమల మందు పిచికారీ, యాంటీ లార్వా, ఫాగింగ్ వంటి కార్యక్రమాలను పంచాయతీ సిబ్బందితో కోఆర్డినేట్ అయి తప్పకుండా చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. అధిక వర్షాలు కారణంగా ఏజెన్సీలోని వాగులు పొంగడం వలన గర్భిణులు ఇబ్బంది కలుగకుండా ముందుగానే పీహెచ్‌సీకి తరలించాలన్నారు. ఆయన వెంట మోతుగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రజ్ఞ, తులసిపాక వైద్యధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డి, పీహెచ్‌ఎన్ జయ, హెచ్‌వీ మంగమ్మ, ఏఎన్ఎం రంగమ్మ ఉన్నారు.

నేడు జనసేన విస్తృతస్థాయి సమావేశం

రాజానగరం, జూలై 28: జనసేన పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం, నియోజకవర్గ క్రియా వలంటీర్ల ముఖ్య సమావేశం ఈ నెల 29న జరుగుతుందని నాయకుడు వేగిశెట్టి రాజు ఆదివారం తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 3గంటలకు నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని రాయల్ కన్వెన్షన్ హాల్లో జరిగే ఈ సమావేశానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, నియోజకవర్గ క్రియా వలంటీర్లు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో డ్రైనేజీలు అస్తవ్యస్తం

- వరద బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం
- నిత్యావసరాల పంపిణీలో ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే డ్రైనేజీలు, కాలువలు అస్తవ్యస్తమయ్యాయని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రాజమహేంద్రవరం 20వ రూరల్ డివిజన్ మునిసిపల్ కల్యాణ మండపంలో పునరావాసం కల్పించిన 87 కుటుంబాలను ఆయన ఆదివారం పరామర్శించారు. వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం తరపున నిత్యావసర వస్తువులతోపాటు రూ.3 వేలు నగదు అందించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ వరదలు, అగ్నిప్రమాదాల్లో ఇళ్లు ధ్వంసమైన వారికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఐఏవై పథకంలో పక్కా ఇళ్లు ఎవరికి కేటాయించలేదన్నారు. కూటమి ప్రభుత్వం వరద బాధితులకు అండగా వుంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, కోసూరి రంగరాజు, వెంకన్నబాబు, శీలం గోవింద్, గొందేసి మాధవీలత, మానుపాటి తాతారావు బీజేపీ నాయకులు కురగంటి సతీష్, యానపు యేసు, కేతా అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మునిసిపల్ కమిషనర్ కేతన్ గార్గ్‌ను ఎమ్మెల్యే గోరంట్ల మర్యాదపూర్వకంగా కలిసారు. కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లిన గోరంట్ల.. కమిషనర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేషన్‌లో విలీనమైన గ్రామాల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు తదితర అంశాలపై చర్చించారు.



వరద బాధితులకు నిత్యావసరాలను అందిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

నల్లా ఛానల్లో నీటిని తోడేందుకు మరో రెండు పంపులు..

ధవళేశ్వరం, జూలై 28: సాయిబాబా గుడి సమీపంలో నల్లా ఛానల్‌లోకి వస్తున్న గోదావరి నీటిని తోడేందుకు మరో రెండు పంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. పంపింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని ఆదివారం ఉదయం ఆయన పరిశీలించారు. ఔట్‌పాల్స్ స్లూయిజ్ ద్వారా ఉబికి వస్తున్న గోదావరి నీరు నల్లా ఛానల్ ద్వారా వెనక్కి వచ్చి హుక్కుంపేట పరిధిలోని పలు ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని, దీంతో సాయిబాబా గుడి సమీపంలో గోదావరి గట్టుపై 100హెచ్‌పీ పంపును ఏర్పాటు చేసి కాలువలోని నీటిని తోడుతున్నామన్నారు. అయితే నీటి ఉధృతి తగ్గకపోవడంతో మరో రెండు పంపులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. దీంతో పంపులు ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు.

టెంపుల్ టూరిజంగా రాజమహేంద్రి అభివృద్ధి

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



అన్నప్రసాద వితరణ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: టెంపుల్ టూరిజంగా రాజమహేంద్రవరాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక తిలక్ రోడ్డులోని సాయిబాబా ఆలయం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. దీనికి ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు విచ్చేసి స్వయంగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు రాజమహేంద్రవరాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. రానున్న పుష్కరాల నాటికి టెంపుల్ టూరిజం పూర్తి చేయాలనేది లక్ష్యమన్నారు. అప్పారావు మాట్లాడుతూ ఈ ఆలయం వద్ద ఏటా ఆరు సార్లు అన్నదానం చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ఈషకు సత్కారం

అండర్-17 ఏషియన్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్‌కు ఎంపికైన క్రీడాకారిణి రాజమహేంద్రవరానికి చెందిన కాండ్రపు దుర్గా ఈషను స్థానిక నారాయణపురం ఇండోర్ స్టేడియంలో ఘనంగా సత్కరించారు. దీనికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి, ట్రిప్స్ స్కూల్ అధినేత బాలత్రిపుర సుందరి ముఖ్యఅతిథులుగా విచ్చేసి ఈషను సన్మానించారు. ట్రిప్స్ ద్వారా ఆర్థిక సాయం చెక్కును అందించారు. ఈషకు ప్రభుత్వంతో పాటు భవానీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాయం అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఈష మాట్లాడుతూ 2028లో జరిగే ఒలింపిక్స్‌లో పాల్గొనే లక్ష్యంతో బ్యాడ్మింటన్ సాధన చేస్తున్నట్టు తెలిపింది. కార్యక్రమంలో ఈష తండ్రి రాజారెడ్డి, కోచ్ విజయ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, యిన్నమూరి దీపు, నక్కాదేవి వరప్రసాద్, రెడ్డి మణి, ఉప్పులూరి జానకిరామయ్య, శెట్టి జగదీష్ పాల్గొన్నారు.

త్యాగాల ఫలితం కూటమి విజయం

మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

- కాపు సంక్షేమ సంఘం సత్కార సభ



మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే వాసులను సత్కరిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ల త్యాగాల ఫలితంగానే రాష్ట్రంలో కూటమి విజయం సాధించిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరం ఆనంద్ రీజెన్సీ పందిరి హాలులో ఆదివారం రాత్రి కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డిల సత్కార సభలో దుర్గేష్ మాట్లాడారు. రాజమహేంద్రవరం వాసిగా ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి వుంటానన్నారు. తనను తాను తగ్గించుకున్న వాళ్లు హెచ్చింపబడతారనే బైబిల్‌లోని వ్యాక్యాన్ని తమ నాయకుడు పవన్‌కళ్యాణ్ నమ్మి పాటించారని చెప్పారు. ఒక దశలో తాను రాజమహేంద్రవరం రూరల్ నుంచి నిడదవోలు వెళ్లాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నప్పుడు పవన్‌కళ్యాణ్ ఒక మాట చెప్పారని 'నువ్వు నిడదవోలు వెళ్లు గెలుస్తావు' అన్నారని గుర్తుచేసుకున్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, పరిపాలన దక్షత కలిగిన సీఎం చంద్రబాబు క్యాబినెట్‌లో తాను మంత్రిగా చేయడం అదృష్టంగా, తన పనితనానికి సవాల్‌గా స్వీకరించానన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం కుదేలైపోయిందని దుర్మార్గుడు పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. చంద్రబాబు జైలులో ఉండగా పరామర్శించడానికి వచ్చిన జనసేనాని జైలు నుంచి బయటకు వచ్చాక అన్‌కండిషనల్‌గా టీడీపీకి మద్దతు ప్రకటించిన గొప్ప నాయకుడు పవన్‌కళ్యాణ్ అని గుర్తుచేసారు. కూటమి ప్రభుత్వం విజయానికి ఇక్కడే బీజం పడిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీఆదిరెడ్డి అప్పారావు, కాపు సంఘం గౌరవాధ్యక్షుడు రామినీడి మురళీ, అధ్యక్షుడు అల్లూరి శేషనారాయణరావు, దొండపాటి సత్యంబాబు, చింతం వీరబాబు, మీసాల నాగాబు, సత్తిబాబు, మంచాల సునీల్, భైరవస్వామి, జక్కంపూడి అర్జున్, బంటి శ్రీను, కాపు సంఘీయులు పాల్గొన్నారు.

వ్యవస్థల పరిరక్షణకు కృషి చేయాలి

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



ఎమ్మెల్యే నల్లమిల్లిని సత్కరిస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు

అనపర్తి, జూలై 28: కులం సంఘం ఏదైనా వ్యవస్థలను పరిరక్షించుకునేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి ఆయనను దుప్పలపూడిలోని ఆర్‌వీఆర్‌సీ కళ్యాణ మండపంలో కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కర్రి త్రినాథరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే నల్లమిల్లి రెడ్డి సంక్షేమ సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని అభినందించారు. వెనుకబడిన అన్ని వర్గాల ప్రజలకు కులాలకు అతీతంగా సేవలందించాలని సూచించారు. అనంతరం రచయిత దుర్వ శ్రీరామమూర్తి సన్మాన పత్రాన్ని చదివి వినిపించారు. కార్యక్రమంలో సెంట్రల్ కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతలకుంట శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకుడు నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, కర్రి శేషారత్నం, తమలంపూడి సుధాకరరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, తాడి చంద్రశేఖరరెడ్డి, తాడి చంద్రారెడ్డి, సిరసపల్లి నాగేశ్వరరావు, ఆళ్ల గోవిందు పాల్గొన్నారు.

రఘుదేవపురం పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్!

సీతానగరం, జూలై 28: రఘుదేవపురం పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేస్తున్నట్టు కలెక్టర్ ప్రశాంతి ప్రకటించారు. వ్యవసాయ శాఖామంత్రి కింజరపు అచ్చెన్నాయుడు పర్యటన సందర్భంగా ముంపుకు గురైన భూములను పరిశీలించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి రాపాక నుంచి పంటభూములకు వెళుతూ ఊరి చివరన రోడ్డుకు ఆనుకుని డంపింగ్‌యార్డును తలపిస్తూ ఉన్న చెత్తను చూసి ఆగ్రహించారు. ఈవోపీఆర్డీ మూర్తిని పిలిచి గ్రామాలలో డయేరియా విస్తరిస్తుంటే పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం చూపిస్తున్నారని మందలించి పంచాయతీ కార్యదర్శి అప్పారావును సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే ఆర్డర్స్ పంపవలసి ఉంది.

తహశీల్దార్ అప్పారావుకు సత్కారం

రాజమహేంద్రవరం రూరల్, జూలై 28: తహశీల్దార్ అప్పారావు పశ్చిమ గోదావరి జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో ఆయనకు తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. వీఆర్వోలు, సిబ్బంది సన్మానించారు. అప్పారావు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రూరల్ మండలానికి బదిలీపై వచ్చారు. కాగా రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ రత్నసాగర్‌ను తహశీల్దార్‌గా నియమించారు.

బాధితుడికి నిత్యావసరాల పంపిణీ

బిక్కవోలు, జూలై 28: కురుస్తున్న భారీ వర్షాలకు ఊలపల్లిలో తెల్లాకుల వీరయ్య ఇల్లు కూలిపోయింది. దీంతో ఆయనకు తక్షణ సాయంగా తహశీల్దార్ కన్యాకుమారి బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో తొండాపు సురేష్‌కుమార్‌రెడ్డి, కాకర్ల రామతారకం, అర్జున్‌చౌదరి, వీరబాబు, డీటీ కృష్ణ, ఆర్ఐ నందకిషోర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

మోక్షానికి అర్హత కులమా-గుణమా పుస్తకావిష్కరణ

రాజమహేంద్రవరం కల్చరల్, జూలై 28: స్థానిక రివర్‌బే హోటల్లో ఆదివారం సమరసత వేదిక ఆధ్వర్యంలో మోక్షానికి అర్హత కులమా-గుణమా పుస్తక పునరావిష్కరణ జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త, సినీ గేయర చయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు విచ్చేసి మాట్లాడారు. 105 ఏళ్ల క్రితం ఏర్పేడు వ్యాసాశ్రమ వ్యవస్థాపకుడు సద్గురు మలయాళ స్వామి రచించిన పుస్తకాన్ని మోక్షానికి అర్హత కులమా-గుణమా శీర్షికన హైదరాబాదుకు చెందిన ప్రముఖ పాత్రికేయులు జి.వల్లీశ్వర్ అందరికీ అర్థమయ్యేలా రీతిలో తిరిగి రాయడం హర్షణీయమని కొనియాడారు. మళయాళ స్వామి విగ్రహానికి ముళ్లపూడి గంగాధరం పూలమాలతో అంజలి ఘటించారు. అనంతరం గౌతమ్ ఘాట్‌లోని శ్రీ వ్యాసాశ్రమంలో అన్నప్రసాద వితరణ జరిగింది. ముదరా ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఓలేటి సత్యనారాయణ, వల్లీశ్వర్, వడ్డి విజయసారధి, తవ్వల వీరేంద్రనాథ్, డాక్టర్ కర్రి రామారెడ్డి, దుర్గాప్రసాద్, పోలుకొండ వెంకట శ్రీనివాస్, జి.సురేష్ పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు

కడియం, జూలై 28: కడియం, జేగురుపాడు గ్రామాల్లో ఆదివారం జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరిగాయి. జేగురుపాడులో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ నాగిరెడ్డి సూర్యారామకృష్ణ, కర్రి చినబాబు, కోలా వెంకటేష్, భవానీప్రసాద్ పాల్గొనగా కడియంలో జరిగిన కార్యక్రమంలో ఉండమట్ల ప్రభాకర్, కామిశెట్టి వెంకటేష్, అడబాల రాజు, చిలుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శాకాంబరి అలంకరణలో తాడేలమ్మ



దివాన్ చెరువు, జూలై 28: పాలచర్ల-దివాన్‌చెరువు, వెలుగుబంద గ్రామాల మధ్య కొలువైన తాడేలమ్మ ఆషాఢమాసం సందర్భంగా ఆదివారం శాకాంబరిగా అలంకరించారు. భక్తుల సహకారంతో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లుతో ఆలయకమిటీ ఆధ్వర్యంలో అలంకరించారు. అలాగే భక్తులు బోనాలను తలపై పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అనంతరం అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు అభినందనీయం

దివాన్‌చెరువు, జూలై 28: సమాజానికి విశేష సేవలందించిన మహనీయుల పేర్లుతో వివిధ ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని టీడీపీ యాదవ సాధికార సమితి జిల్లా కన్వీనర్ బత్తుల నాగేశ్వరరావు(నాగు) అన్నారు. స్థానిక విలేకరులతో ఆదివారం ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో అమలు చేసే మధ్యాహ్న భోజనపథకానికి నిత్యాన్న దాత్రి డొక్కా సీతమ్మ పేరు, ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట విద్యాకానుక, విద్యార్థులకు మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం పేరిట ప్రతిభా పురస్కారాలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించడం ప్రశంసనీయమన్నారు. దీనివల్ల ఆ మహనీయుల గురించి తెలుసుకోవాలన్న ఆలోచన విద్యార్థి దశ నుంచే చిన్నారులకు ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చక్కటి సత్‌సంప్రదాయానికి శ్రీకారం చుట్టడం సంతోషదాయకమని నాగు తెలిపారు.

బాలుడి నేత్రదానం

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: తలలో ఏర్పడిన రక్తపు కణితితో మరణించినా బాలుడి కళ్లను దానం చేశారు. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ఉడుమూడికి చెందిన కేవీవీ సాయి గణేష్ (13) ఏడో తరగతి చదువుతున్నాడు. తలలో ఏర్పడిన కణితి కారణంగా ఆదివారం రాజమహేంద్రవరం ప్రైవేట్ హస్పిటల్లో మృతిచెందాడు. అయితే గణేష్ అవయవాలు దానం చేసి చేసి మరొకరికి జీవితం ఇవ్వవచ్చనే మేనమామ సోమేశ్వరరావు ఆలోచనకు తల్లిదండ్రులు అంగీకారం తెలపడంతో రెండు కళ్లను నిడదవోలు రామయ్య ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు దానం చేశారు.

ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర ప్రణాళిక

- రాజమహేంద్రవరంలో ఆక్రమణల తొలగింపునకు చర్యలు
- ట్రాఫిక్ డీఎస్పీతో కలిసి కమిషనర్ కేతన్ గార్గ్ తనిఖీలు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: రాజమహేంద్రవరంలో ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తామని నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. ఆదివారం స్థానిక కోటిపల్లి బస్టాండ్‌తో పాటు పలు సెంటర్లను ట్రాఫిక్ డీఎస్పీ వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన కేంద్రమైన రాజమహేంద్రవరంలో ట్రాఫిక్‌ను పూర్తిగా క్రమబద్ధీకరణ చేయాల్సి ఉందని, అందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ సిద్ధం చేసి ఆక్రమణల తొలగింపునకు సమగ్ర నివేదిక అందించాలన్నారు. నగరంలోని అన్ని సీసీ కెమెరాలు పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 2027లో గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం ఆమోదించిన ప్లాన్‌ను అనుసరించి నిర్మాణాలు ఉండాలని, రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని పేర్కొన్నారు. నగరంలో ఆటోలు, ఇతర వాహనాలు నిర్దేశిత ప్రాంతాల్లోనే పార్కింగ్ చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుం వసూలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆటో డ్రైవర్లకు కమిషనర్ కేతన్ అవగాహన కల్పించారు.

మోదకొండమ్మకు ఎమ్మెల్యే బత్తుల పూజలు

కోరుకొండ, జూలై 28: మండలంలోని శ్రీరంగపట్నంలో మోదకొండమ్మ జాతర సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, టీడీపీ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణచౌదరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలు బహూకరించింది. పలు సాంస్కృతిక కార్యక్రమాలను వారిద్దరూ తిలకించారు.

వీరలింకపల్లిలో వ్యక్తిపై దాడి

గోకవరం, జూలై 28: వ్యక్తిపై దాడి చేసిన ఘటనపై గోకవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్ఐ కె.నాగరాజు కథనం ప్రకారం.. మండలంలోని వీరలింకపల్లికి చెందిన పైడమల్ల సోమరాజుకు అదే గ్రామానికి చెందిన అల్లాడి నాగేశ్వరరావుకు కొంతకాలంగా భూమి తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో సోమరాజు ఆదివారం తన పొలం వద్ద పని చేసుకుంటుండగా నాగేశ్వరరావు వెళ్లి ఓ వస్తువుతో దాడి చేసి వీపుపై గాయపరిచాడు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

శెట్టిబలిజ ఉచిత వివాహ పరిచయ వేదిక

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: రాజమహేంద్రవరం ఆల్కాట్ తోటలోని గేదల నూకరాజు కళ్యాణ మండపంలో రాష్ట్ర శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానబోయిన రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 105 మంది వరులు, 177 మంది వధువులకు సంబంధించి దరఖాస్తులు రాగా వారి తల్లిదండ్రులు మాట్లాడుకున్నారు. నవంబరు 3న మరో ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్టు రామారావు చెప్పారు. శెట్టిబలిజ ఏలూరు సంఘం అధ్యక్షుడు కోడి దుర్గారావు, జర్నలిస్ట్ (హైదారాబాద్) వాసంశెట్టి రాధాకృష్ణ ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో వేదిక కమిటీ సభ్యులు మట్టపర్తి సత్యనారాయణ, గుబ్బల ఉదయభాస్కర్, బీఎస్‌వీ ప్రతాప్, చెల్లుబోయిన వెంకటేశ్వరరావు, లావేటి సత్యనారాయణ, గుత్తుల సుబ్రహ్మణ్యంలను సత్కరించారు.

తిరుపతి వేంకట కవులు అజరామరులు

రాజమహేంద్రవరం కల్చరల్, జూలై 28: అవధాన బ్రహ్మలు తిరుపతి వేంకట కవులు, తమ అవధానాలతో తెలుగు దేశమంతా జైత్రయాత్ర సాగించిన ఇంద్రజాలికులని ప్రజాపత్రిక ఎడిటర్ సుదర్శన్ అన్నారు. కళాగౌతమి ఆధ్వర్యంలో ఆదివారం నటరాజ నృత్య కళాక్షేత్రంలో తిరుపతి వేంకట కవులపై జరిగిన చర్చా వేదికకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. అలవోకగా వేలకొలది పద్యాలను చెప్పి, తెలుగు నాట అవధానాలను స్వర్ణయుగంగా మలిచిన కీర్తి తిరుపతి వేంకట కవులకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీవీఎస్ మూర్తి, ప్రముఖ రచయిత నీలకంఠరావు, అధ్యక్షుడు పీవీబీ సంజీవరావు, సప్పా దుర్గాప్రసాద్, పిల్లి నిర్మల, కవులు సత్యనారాయణ, ఓబులేసు, బీహెచ్ రమాదేవి పాల్గొన్నారు.

ఘనంగా ఎస్పీ బాలు స్వర స్మరణోత్సవం




కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం కల్చరల్ జూలై 28: గాన గంధర్వ ఎస్పి బాలసుబ్రమణ్యం పాటల మాధుర్యం తెలుగు వారి హృదయాల్లో అజరామరంగా నిలిచిపోతుందని, వారి విగ్రహాన్ని గోదావరి బండ్‌లో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాకా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక విక్రమహాలులో ఆదివారం ఏర్పాటు చేసిన ఎస్పీ బాలు స్వర స్మరణోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన సంగీత విభావరిలో కంటే వీరన్నచౌదరి, వట్టి గంగా కిషోర్, ఎస్.రామరాజు, బోడపాటి శ్రీనివాస్, బొడ్డు దేవకుమార్ తదితర గాయనీ గాయకులు గీతాలు అలపించారు. జీవీ రమణ నిర్వహించిన ఈ కార్యక్రమానికి గాలి సుబ్బరాజు, వేగిశెట్టి కోదండ రామారావు, తోట సుబ్బారావు, దొండంపాటి సత్యంబాబు, డి.రాజకుమార్ వడియార్ విచ్చేశారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	రాయన్
సూర్యామినీ	డెడ్‌పూల్ అండ్ వోల్వరిన్
సూర్యాప్యాలస్	రాయన్
స్వామి	డెడ్‌పూల్ అండ్ వోల్వరిన్
శివజ్యోతి	డెడ్‌పూల్ అండ్ వోల్వరిన్
అనుశ్రీ(సాయికృష్ణ)	డార్లింగ్
రాజా	-----
ఊర్వశి	భారతీయుడు-2
రంభ	పురుషోత్తముడు
మేనక	డెడ్‌పూల్ అండ్ వోల్వరిన్
అప్సర	డెడ్‌పూల్ అండ్ వోల్వరిన్
కుమారి	ఆపరేషన్ రావణ్
అశోక	కల్కి
వీఎస్ మహల్(నామవరం)	రాయన్
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	కల్కి
వెంకటసూర్య(కడియం)	రాయన్
సత్యగౌరి (అనపర్తి)	భారతీయుడు-2
సూర్యశ్రీ (అనపర్తి)	ఆ ఒక్కటీ అడక్కు
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	రాయన్
రామకృష్ణ(కోరుకొండ)	భారతీయుడు-2
గీతాసినిమాస్ (సీతానగరం)	రాయన్
శ్రీనివాస (గోకవరం)	రాయన్
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	---
లలితామహల్(రంపచోడవరం)	రాయన్
నవయుగ(చింతూరు)	-----





పి.గన్నవరం అక్విడెక్టు వద్ద డొక్కా సీతమ్మ విగ్రహం

‘సీతమ్మా’.. స్మరామి!



సూర్యారావుపాలెంలో నీట మునిగిన వరి పొలాలు

ఉండ్రాజవరం మండలం సూర్యారావుపాలెంలో పంటనష్ట వివరాలను మంత్రులకు వివరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ఎర్రకాల్వ ముంచేసింది!

- మంత్రుల ముందు రైతుల గోడు
- ఇన్‌పుట్ సబ్సిడీ కాదు..
- ముంపునకు శాశ్వత పరిష్కారం కావాలని వేడుకోలు
- కంసాలిపాలెం పొలాలన్నీ ఇంకా గోదారంత లోతు నీటిలోనే
- సూర్యారావుపాలెం, తాళ్లపాలెంలో కుళ్లిపోయిన వరి నాట్లు
- ఎర్రకాలువ సమస్య శాశ్వత పరిష్కారం చూస్తాం : మంత్రులు
- జిల్లాలో అచ్చన్న, దుర్గేష్, అనిత ముంపు ప్రాంతాల పర్యటన

(రాజమహేంద్రవరం -ఆంధ్రజ్యోతి)

“ఎర్రకాలువ ముంచేసింది. ప్రతీ ఏటానో, లేదా రెండేళ్లకొకసారో ఎర్రకాలువ మమ్మల్ని ముంచేస్తోంది. నోటికాడ కూడు పడగొట్టి, అప్పులపాలు చేస్తోంది. వ్యవసాయం అంటేనే భయపడేలా చేస్తుంది. రైతు దుఃఖదాయనిగా మారిన ఎర్రకాలువ ముంపు నుంచి మాకు శాశ్వత పరిష్కారం చూపించండి. ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చినా, ఇవ్వకపోయినా పర్వాలేదని” ఎర్రకాలువ బాధితులైన ఉండ్రాజవరం మండలంలోని సూర్యారావుపాలెం, కాల్దారి, నిడదవోలు మండలంలోని తాళ్లపాలెం, కంసాలిపాలెం రైతాంగం మంత్రులకు గోడు వినిపించింది. తాళ్లపాలెంలో ఒక రైతు ఏకంగా తమ కష్టాలు చెబుతూ బావురుమని ఏడ్చేశాడు. రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కె.అచ్చన్నాయుడు, హోం శాఖామంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ఢిల్లీబాబు, ఎన్‌జీ రంగా వ్యవసాయవర్సిటీ రీసెర్చి విభాగం డైరెక్టర్ పి.సత్యనారాయణ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు తదితరులు ఎర్రకాలువ ముంపు బాధిత రైతాంగాన్ని పరామర్శించి, నష్టపోయిన పొలాలను పరిశీలించారు. సూర్యారావుపాలెంలో, కాల్దారిలో ఎర్రకాలువకు రెండు గండ్లు పడ్డాయి. దీంతో 2500 ఎకరాలకు పైగా వరిపొలాలు మునిగిపోయాయి. వారం రోజులకంటే ఎక్కువగా నీరుండడంతో మొత్తం నాట్లన్నీ చచ్చిపోయాయి. ఈ పొలాలను మంత్రులు పరిశీలించి అక్కడ రైతుల గోడు విన్నారు. సూర్యారావుపాలెం గ్రామానికి చెందిన ఉన్నమట్ల చిరంజీవి, మట్ట శ్రీను తూము బాలాజీ, కాల్దరికి చెందిన తానింకి రామకృష్ణ, పిల్లా నరసయ్య వంటి రైతులు మాట్లాడుతూ చాలా ఏళ్ల నుంచి ఎర్రకాలువ సమస్య ఉందన్నారు. జంగారెడ్డిగూడెంలో ప్రాజెక్టుకు నిండిపోయిన తర్వాత అక్కడి నీరంతా కిందకు వదిలేయడం వల్ల ఈ సమస్య వస్తోందన్నారు. నందమూరి అక్విడక్టుకు ఇవతల ఎర్రకాలువ గట్టు బాగా ఎత్తుచేసి మురుగు పోయేటట్టు, వరద నీరు తిరిగి రాకుండా స్లూయిజ్‌లు నిర్మిస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అక్కడ గట్లకు పడిన గండ్లను రైతులు చూపించారు. కొందరు రైతులు ఇష్టానుసారం తూరలు పెట్టేయడం వల్ల కూడా వరద నీరు పొలాలకు వచ్చేస్తోందని కూడా మంత్రులకు, అధికార్లకు చెప్పారు. తాళ్లపొలం గ్రామంలో నాట్లు కుళ్లిపోయిన వందలాది ఎకరాలను మంత్రులకు చూపిస్తూ ఉప్పులూరి శ్రీనివాస్, జగత వీరనాగేశ్వరరావు అనే రైతులు ఎర్రకాలువ బాధలు వివరించారు. ఒక రైతు తాను కాలువ వల్ల చిన్నప్పటి నుంచి పడ్డ కష్టాలు వివరిస్తూ బావురుమని ఏడ్చేశాడు. కోట సత్తెమ్మ గుడి దాటిన తర్వాత ఉన్న కంసాలిపాలెం రైతాంగం పరిస్థితి మరీ దారుణం. ఇక్కడ సుమారు 1200 ఎకరాల ఆయకట్టు ఉంటే, సుమారు 900 ఎకరాలు పంట పొలాలు ఇంకా చెరువుగా కనిపిస్తున్నాయి. ఎవరిపొలం ఎక్కడ ఉందో కూడా చెప్పలేని పరిస్థితి. కొందరు రైతులు తమ పొలాల్లో కుళ్లిపోయిన వరి నాట్లను తీసుకొచ్చి మంత్రులకు చూపించి వివరించారు. అవన్నీ వినడమే కాకుండా అక్కడి పరిస్థితిని స్వయంగా చూసిన మంత్రులు చలించిపోయారు. ప్రభుత్వం రైతాంగానికి అండగా ఉంటుంది. ఒక్క రైతుకు కూడా ఇబ్బంది కలగనీయమని, మీరు చెప్పినట్టు ఎర్రకాలువ వరద నుంచి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. రైతుల భుజం తట్టి, తమ కూడా తీసుకొచ్చిన ఎన్‌జీ రంగా వ్యవసాయ వర్సిటీ రీసెర్చి డైరెక్టర్ పి.సత్యనారాయణతో పంట ఏ స్థాయిలో నష్టపోతే, ఏం చేయాలని, తిరిగి ఏరకం పంట వేస్తే నష్టం ఉండదో, ఇంకా నీటిలోనే పంట ఉంటే ఏమి చేయాలో సలహాలు, సూచనలు ఇప్పించారు. కొందరు రైతు బొండాల రకం కొనడం లేదని చెబితే, ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతామన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుచేసి చంద్రబాబు మంచిపనిచేశారని రైతులు అనగా, ఇది అందరికీ చెప్పాలని మంత్రి అచ్చన్న అన్నారు. ఇప్పటికే ఇచ్చిన పాసుపుస్తకాలు రద్దయినట్టేనని సమాధానంగా చెప్పారు.



పి గన్నవరం మండలం లంకలగన్నవరంలో డొక్కా సీతమ్మ నివాసం

- అపర అన్నపూర్ణమ్మకు లభించిన గుర్తింపు
- మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు
- కూటమి ప్రభుత్వం నిర్ణయంపై సర్వత్రా హర్షాతిరేకాలు

పి.గన్నవరం, జూలై 28: అపర అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన డొక్కా సీతమ్మకు కూటమి ప్రభుత్వం అపూర్వమైన గౌరవాన్ని అందించింది. పాఠశాలల్లో అమలులో ఉన్న ‘జగనన్న గోరుముద్ద’ పథకాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా మార్పుచేశారు. మారుమూల లంక గ్రామంలో బ్రిటీష కాలంలో అడిగిన వారికి లేదనకుండా అన్నం వండి వడ్డించిన సీతమ్మకు సముచిత గౌరవం దక్కడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేటలో 1841 సంవత్సరంలో అనప్పిండి భవానీశంకరం-నరసమ్మ పుణ్య దంపతులకు జన్మించిన సీతమ్మను లంకలగన్నవరం గ్రామానికి చెందిన జోగన్నకు ఇచ్చి 1850లో వివాహం చేశారు. వారికి ఇద్దరు కుమారులు, కుమార్తెలు జన్మించారు. పెళ్లైన ఏడాది దాటిన నాటి నుంచే నిత్యం అడిగిన వారికి లేదనకుండా అన్నం పెట్టిన ఘనత సీతమ్మకే దక్కుతుంది. బ్రిటీష హయాంలో అప్పటి కలెక్టర్ సీతమ్మ తయారుచేసిన గరికవేళ్ల పచ్చడి రుచి చూసి ఆశ్చర్యపడ్డారు. అలా సీతమ్మ అన్నదానం దశదిశలా వ్యాపించింది. ఈమె ఖ్యాతి గురించి తెలుసుకున్న ఏడవ ఎడ్వర్డ్ తన పట్టాభిషేకం సమయంలో ఆమె ఫొటోను తీయించి వెంటనే పంపించాలని అప్పటి కలెక్టర్‌కు లెటర్ రాశారు. దానిని సీతమ్మకు అందించి ఫొటో కావాలని కలెక్టర్ కోరగా మొదట అంగీకరించలేదు. తాను ప్రచారం కోసం ఈ సేవ చేయడం లేదని ఆమె సున్నితంగా అడ్డుచెప్పగా, కలెక్టర్ తాను మీ ఫొటో పట్టాభిషేకానికి పంపకపోతే తన ఉద్యోగానికి ఎసరు అవుతుందని చెప్పడంతో ఆమె అంగీకరించి ఫొటో దిగారు. ఈ ఫొటోను ఒక ప్రత్యేక ఆసనంలో ఉంచి ఎడ్వర్డ్ పట్టాభిషేకం చేసినట్టు చెబుతారు. తర్వాతకాలంలో ఆ ఫొటోను బ్రిటిష ప్రభుత్వం ప్రత్యేకంగా ఉంచి లండన్‌లో ఏర్పాటుచేసిందని చెబుతారు. లండన్ పార్లమెంటులో ఉన్న సీతమ్మ ఫొటోను లోక్‌సభ స్పీకర్ బాలయోగి స్వయంగా చూసి ఆమె తమ కోనసీమకు చెందినవారని అక్కడి వారికి చెప్పగా, తనకు ప్రత్యేక గౌరవం లభించిందని బాలయోగి చెప్పేవారు. ఇక లంకల గన్నవరంలో సీతమ్మ నివాసం, గృహోపకరణాలు, వంటసామగ్రిని ఆమె కుటుంబీకులు భద్రపరిచారు. ఇల్లు శిథిలావస్థకు చేరుకోగా, మరమ్మతులు చేయించి నేటి తరానికి అందుబాటులో ఉంచారు. సీతమ్మ నివాసం పి గన్నవరం మండలం లంకలగన్నవరంలో ప్రధాన రహదారి నుంచి సుమారు కిలోమీటరు దూరంలో ఉంటుంది. సీతమ్మ నివాసం వైపు చూపిస్తూ పర్యాటకశాఖ ఏర్పాటుచేసిన సూచిక శిథిలమైంది. సీతమ్మ నివాసానికి కూతవేటు దూరంలో ఏర్పాటు చేసిన మరో బోర్డు కూడా విరిగిపడంతో ఓ గోడకు నిలబెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ప్రచార బహిరంగ సభల్లో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రకటించారు. నేటి యువతకు ఆదర్శంగా ఉండాలనే లక్ష్యంతో సీతమ్మ పేరును ప్రతిపాదించడాన్ని అప్పుడు అన్ని వర్గాలూ స్వాగతించాయి. చెప్పినట్టుగానే మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై గోదావరి జిల్లాల ప్రజానీకం అంతా సంబరపడుతోంది.

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దా



మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షదాయకం. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు. సీతమ్మ నివాసాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. మా కుటుంబం తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. పి.గన్నవరం అక్విడెక్టుకు అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వమే సీతమ్మగా నామకరణం చేసి ప్రత్యేక గౌరవం ఇచ్చింది. మళ్లీ ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉంది.

- డొక్కా భీమవెంకట కామేశ్వరరావు,
సీతమ్మ ఐదో తరం వారసుడు



ధవళేశ్వరం బ్యారేజీ వద్ద సముద్రంలోకి వదలిన వరద నీటి ప్రవాహం

అక్కడ తగ్గి.. ఇక్కడ పెరిగింది..

ధవళేశ్వరం వద్ద పెరుగుతున్న వరద.. భద్రాచలం వద్ద తగ్గుముఖం

రాత్రి 11 గంటలకు బ్యారేజి నుంచి 16,09,099 క్యూసెక్కులు కిందకి..

రాజమహేంద్రవరం, జూలై 28(ఆంధ్రజ్యోతి) : భద్రాచలం వద్ద గోదావరి వరద తగ్గుముఖం పట్టింది. శనివారం అర్ధరాత్రి ఒంటి గంటకు 53.90 అడుగులకు పెరిగిన నీటిమట్టం ఆదివారం రాత్రి 11 గంటలకు 47.40 అడుగులకు తగ్గింది. సోమవారం ఉదయం 9 గంటలకు ఇక్కడ నీటిమట్టం 44.90కు దిగిరావచ్చని ఫోర్‌కాస్ట్ రిపోర్టు చెబుతోంది. కూనవరం, చింతూరు, ధవళేశ్వరం వద్ద కూడా సోమవారం ఉదయం 9 గంటలకు వరద పెరుగుదల తగ్గుముఖం పడుతుందని సీడబ్ల్యుసీ లోయర్ గోదావరి డివిజన్ ఈఈ జారీచేసిన ఫ్లడ్ ఫోర్‌కాస్ట్ రిపోర్ట్‌లో స్పష్టంచేశారు. ఆదివారం రాత్రి 11 గంటలకు బ్యారేజీ నీటిమట్టం 15.80 అడుగులకు చేరింది. బ్యారేజీ నుంచి గోదావరిపాయల గుండా దిగువ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు 16,14,844 క్యూసెక్కులు వెళుతోంది. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక అమలులో ఉంది. కాగా రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కె.అచ్చన్నాయుడు, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఆర్డీవో చైత్రవర్షిణి తదితరులు సీతానగరం, రాజమండ్రి రూరల్ మండలాల్లోని ముంపు ప్రాంతాల్లో పర్యటించి వారిని ఆదుకోవడానికి హామీ ఇచ్చారు.



గోష్పాదక్షేత్రాన్ని ముంచెత్తిన వరద గోదావరి

కొవ్వూరు గోష్పాదం మునక

కొవ్వూరు, జూలై 28 : నదీ పరివాహక ప్రాంతాల్లో గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా అఖండ గోదావరి ఉప్పొంగి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆదివారం కొవ్వూరు గోష్పాదక్షేత్రం అంతా వరదలో చిక్కుకుంది. ముఖ్యంగా గోష్పాదక్షేత్రంలో స్నానఘట్టాలను పూర్తిగా ముంచెత్తి గణపతి ఆలయం వద్ద నుంచి క్షేత్రంలోకి ప్రవేశించింది. శివాలయం, కనకదుర్గమ్మ, వినాయకుని, ఆలయాలు, సాయిబాబా మందిరం దాటి గీతా మందిరం వరకు వరద ప్రవాహం చేరుకుంది. క్షేత్రంలోకి ప్రవేశించే రెండు రహదారులు పూర్తిగా వరద నీటిలో చిక్కుకున్నాయి. వరద ఉధృతి ప్రమాదకరంగా ఉండడంతో క్షేత్రంలోకి వచ్చే రహదారుల ప్రారంభంలో తాడు కట్టి, బారికేడ్లు ఏర్పాటుచేశారు. నదిలో ఎవరూ దిగరాదని అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టారు.



బొబ్బిల్లంక వంతెన వద్ద స్లూయిస్‌ను పరిశీలిస్తున్న మంత్రి

ముంపు ప్రాంతాల్లో వ్యవసాయ మంత్రి విస్తృత పర్యటన

ఉండ్రాజవరం/నిడదవోలు/సీతానగరం/రాజమహేంద్రవరం రూరల్, జూలై 28 : జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఆదివారం మంత్రుల బృందం పర్యటించింది. ముంపు ప్రాంతాల్లో పొలాలను సందర్శించి పంటనష్టంపై వారు ఆరా తీశారు. ఉండ్రాజవరం మండలం కాల్దరి, పసలపూడి, సూర్యారావుపాలెం గ్రామాల్లో నీటమునిగిన పంటపొలాలను మంత్రి అచ్చన్నాయుడుతోపాటు హోంమంత్రి వంగలపూడి అనిత, పర్యాటకశాఖా మంత్రి కందుల దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఎర్రకాలువ వల్ల పొలాలు ముంపునకు గురికాకుండా ప్రభుత్వం ముంపు నివారణకు తక్షణ, మధ్యస్థ, శాశ్వత పరిష్కారం దిశగా లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తామని వారు చెప్పారు. తొలుత ఎర్రకాలువ ముంపునకు గురైన పంటనష్టాలను తెలిపే ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రుల బృందం పరిశీలించింది. కలెక్టర్ ప్రశాంతి వారికి వివరాలను తెలిపారు. అనంతరం మంత్రులు వేలివెన్ను గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఇంటి వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రులను ఎమ్మెల్యే శేషారావు శాలువాకప్పి పూలమాలలతో సత్కరించారు. అలాగే నిడదవోలు మండలం తాళ్లపాలెం, కంసాలిపాలెం, శింగవరం, రావిమెట్ల గ్రామాల్లో మంత్రులు పర్యటించి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. తాళ్లపాలెంలో ఎర్రకాలువ వరద ముంపునకు నష్టపోయిన రైతాంగానికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. సీతానగరం మండలంలో ముంపు సమస్యకు శాశ్వతపరిష్కారం చేపడతామని వ్యవసాయ శాఖామంత్రి అచ్చన్నాయుడు అన్నారు. ఆదివారం ఆయన సీతానగరం మండలంలోని బొబ్బిల్లంక, రాపాక గ్రామాలలోని ముంపు ప్రాంతాలను పరిశీలించారు. బొబ్బిల్లక స్లూయిస్ వద్ద గోదావరి నీటిమట్టం ఎక్కువగా ఉంటే స్లూయిస్ డోర్స్ మూసుకుపోతాయని, అందువల్ల వరద నీరు పంటచేలల్లోకి ఎగదన్నుతోందని కలెక్టర్ ప్రశాంతి మంత్రికి వివరించారు. అలాగే సీతానగరం మండలం పర్యటనకు వెళుతున్న మంత్రి అచ్చన్నాయుడు కాన్వాయ్‌ను రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడు, కాతేరు రైతులు ఆపడంతో వెంకటనగరం జంక్షన్ వద్ద ముంపునకు గురైన వరి పంటను పరిశీలించారు. వర్షాకాలంలో గోదావరి ఉధృతికి జల్ల కాలువ గేట్లు సరిగా లేకపోవడంతో గోదావరి నీరు జల్ల కాలువ ద్వారా రావడంతో తమ పొలాలు ముంపునకు గురౌతున్నాయని, ఆ ప్రాంతంలో లిఫ్ట్ ద్వారా నీరు బయటకు పోయేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరితో మాట్లాడి చర్యలు చేపడతానని మంత్రి రైతులకు హామీఇచ్చారు. మంత్రి వెంట రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఉన్నారు.

జిల్లాలో తహశీల్దార్లు రిలీవ్

రేపోమాపో 17 మంది కొత్త తహశీల్దార్లు నియామకం

రాజమహేంద్రవరం, జూలై28(ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో ఆయా జిల్లాల తహశీల్దార్లను వేర్వేరు జిల్లాలకు బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికలు పూర్తయిపోవడం, కొత్త ప్రభుత్వం అధికారం వచ్చి సుమారు 48 రోజులు దాటడంతో కొద్దిరోజుల కిందట ప్రభుత్వం తహశీల్దార్లు గతంలో పనిచేసిన జిల్లాలకే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. జిల్లా నుంచి 17 మంది తహశీల్దారులు కృష్ణా జిల్లాకు వెళ్లగా, కృష్ణా నుంచి ఇక్కడకు 17మంది వచ్చిన సంగతి తెలిసిందే. వీరిని వారంరోజుల కిందటే రిలీవ్ చేయాలి. వరదల కారణంగా వారిని ఇంతవరకూ రిలీవ్ చేయలేదు. కానీ ఎలానూ తమ జిల్లాలకు వెళ్లిపోతామనే కారణంతో తహశీల్దారులు అందరూ మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారు. పైగా ఫైళ్ల కదలిక కూడా తగ్గిపోయింది. ఈనేపథ్యంలో వీరందనీ రిలీవ్ చేస్తూ కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. బహుశా కృష్ణా జిల్లాలో కూడా రిలీవ్ చేస్తే సోమవారం వారంతా జిల్లా కలెక్టరేట్‌లో రిపోర్ట్ చేసే అవకాశం ఉంది. అప్పుడు కలెక్టర్ ఏ మండలానికి ఎవరిని పంపించాలో నిర్ణయం తీసుకుని, అక్కడకు పంపిస్తారు. ప్రస్తుతం రిలీవ్ అయిన తహశీల్దార్లు తమ బాధ్యతలను డీటీలకు అప్పగించారు.

నేడు కలెక్టరేట్‌లో మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్

రాజమహేంద్రవరం రూరల్, జూలై 28: జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఈనెల 29న సోమవారం మీకోసం ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లోను, డివిజన్ స్థాయిలలోను, మునిసిపల్, మండల స్థాయిలలో ఆయా ప్రధాన కార్యాలయాల్లో సంబంధిత శాఖల అధికారులు అందుబాటు ఉండి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్టు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

గోదావరి వరదల పెరుగుదలతో కట్టుదిట్టమైన భద్రత

ప్రతి ఘాట్‌కు ఒక కానిస్టేబుల్ పహారా.. రేవుల్లోకి రాకుండా చర్యలు



రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: గోదావరి వరదల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని గోదావరి రేవుల్లో పోలీస్‌శాఖ, నగరపాలక సంస్థ, పురపాలకసంఘం, ఆయా మండలాల రెవెన్యూ, గ్రామ పంచాయతీశాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లుచేశారు. ముఖ్యంగా గోదావరి వరదల ముంపు ప్రాంతాల్లో అధికార యంత్రాంగం చాలా అప్రమత్తంగా ఉంది. సీతానగరం మొదలుకొని తూర్పుగోదావరి జిల్లా పరిధిలో గోదావరి వదర ప్రభావిత ప్రాంతాలపై అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటికే రాజమహేంద్రవరం గోదావరి లంకల్లో నివాసం ఉండే సుమారు 400 మందిని పునరావాస కేంద్రాలకు అధికారులు తరలించి వారం రోజులు గడిచింది. ఇంకా గోదావరి వరద ఉధృతి తగ్గకపోవడంతో స్థానిక చందాసత్రం, మునిసిపల్ కళ్యాణ మండపాలలో వారికి భోజన వసతి సదుపాయాలు కొనసాగిస్తున్నారు. సీతానగరం, బొబ్బిలంక, వెంకటనగరం, కాతేరు, రాజమహేంద్రవరం, ధవళేశ్వరం వరకు గోదావరి గట్టు వెంబడి నదిలోకి మార్గాలు ఉన్న వాటిలో ప్రమాదభరితంగా ఉన్నవాటిని మూసివేశారు. ప్రతి ఘాట్‌లో ఒక కానిస్టేబుల్‌ను ఏర్పాటుచేయడంతో వారు పహారా కాస్తున్నారు. రేవులలోకి ఎవ్వరిని అనుమతించకుండా కట్టుదిట్టం చేశారు. గోదావరి రేవులలో ప్రమాద స్థాయిలో ప్రవాహం ఉండడంతో వాటిని తిలకించేందుకు వచ్చే ప్రజల సంఖ్య ఎక్కువవుతోంది. అయితే రేవుల వెలుపల ఏర్పాటుచేసిన బారికేడ్ల నుంచి గోదావరి వరద ప్రవాహాన్ని తిలకిస్తున్నారు. ముఖ్యంగా గోదావరి నదికి ఉన్న రోడ్డుకంరైలు బ్రిడ్జి, ఇతర బ్రిడ్జిల నడుమ వేగంగా సాగుతున్న వరద నీటిని గోదావరి తీరం నుంచి ప్రజలు తిలకిస్తున్నారు.



హోంమంత్రి అనితను కలిసిన జిల్లా ఎస్పీ

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత జిల్లాలో ముంపు ప్రాంతాల పర్యటకు వచ్చిన నేపథ్యంలో ఆదివారం కొవ్వూరు డివిజన్‌లో జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ మర్యాదపూర్వకంగా కలిశారు. హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఆమె తొలిసారిగా జిల్లాకు వచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రుల బృందంలో ఆమె ఉన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ మంత్రి అనితను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

తెల్లారిన బతుకులు



అన్నదమ్ముల మృతదేహాలు

గండేపల్లి శివారు మురారి వద్ద ఘోర ప్రమాదం

బైక్‌పై నుంచి అదుపుతప్పి పడిపోయిన తల్లి,
ముగ్గురు కుమారులు
వారిపై నుంచి దూసుకుపోయిన
గుర్తు తెలియని వాహనం
ముగ్గురు కుమారులు అక్కడికక్కడే మృతి
తల్లికి తీవ్రగాయాలు..ఆస్పత్రికి తరలింపు

7లో

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

శాకంబరిగా కోట సత్తెమ్మతల్లి



నిడదవోలు, జూలై 28: ఆషాఢమాసం సందర్భంగా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో కోటసత్తెమ్మ తల్లిని శాకాంబరిగా అలంకరించారు. ఆదివారం దాతలు, కూరగాయల వర్తక సంఘం సహకారంతో వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. శాకాంబరి అలంకరణలో ఉన్న కోట సత్తెమ్మను సోమవారం ఉదయం 11గంటల వరకు దర్శించుకోవచ్చునని ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్, చైర్మన్ దేవులపల్లి రవిశంకర్ తెలిపారు. ఆదివారం అమ్మవారికి ప్రత్యేక దర్శనం, అన్నదాన విరాళాలు, ప్రసాదాల విక్రయాలు, పూజా టికెట్ల ద్వారా రూ.2,62,548 ఆదాయం లభించినట్టు ఆలయ సహాయ కమిషనర్ వి.హరి సూర్యప్రకాష్ తెలిపారు.

ఐఎఫ్‌టీయూ రాజకీయ శిక్షణా తరగతులు



ఐఎఫ్‌టీయూ రాజకీయ తరగతుల్లో మాట్లాడుతున్న నాయకులు

నిడదవోలు, జూలై 28: కార్మిక సంఘాల నిర్వహణ కులమతాలకు అతీతంగా వర్గదృక్పథంతో నిర్వహించాలని జిల్లా ఉపాధ్యక్షుడు రామ్మోహన్ అన్నారు. ఆదివారం నిడదవోలులో ఐఎఫ్‌టీయూ కమిటీ ఏరియా ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. సమాజంలో పీడనకు గురవుతున్న సమూహాలు ఐక్యం కావలసిన అవశ్యకతను సమాజమే కల్పిస్తోందని, కార్మికవర్గం తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని రామ్మోహన్ అన్నారు. సమావేశంలో ఈమని గ్రీష్మకుమార్, రవ్వా సురేష్‌కుమార్, ఖండవల్లి వెంకట్రావు, పి.నాగేశ్వరరావు, గెడ్డం రవీంద్ర పాల్గొన్నారు.

బాలదుర్గమ్మ ఆలయాభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న ఎంపీపీ దుర్గారావు

దేవరపల్లి, జూలై 28: దేవరపల్లి బాలదుర్గమ్మ ఆలయాభివృద్ధికి ఎంపీపీ కేవీకే దుర్గారావు, వెంకటలక్ష్మి దంపతులు ఆదివారం రూ.50 వేలు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేకపూజలు, కుంకు మ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పైడికొండల సత్యనారాయణ, సభ్యులు కామిశెట్టి దుర్గారావు, పైడికొండల వెంకటేశ్వరరావు, గారపాటి అప్పారావు, జాజిమొగ్గల ప్రభాకరరావు, రౌతు అప్పారావు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



వెదుళ్లకుంటలో వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గోపాలపురం, జూలై 28: మండలంలోని వెదుళ్ళకుంట గ్రామంలో మానవత సంస్థ సమీక్షా సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. కమిటీ సభ్యులతో కలిసి ప్రస్తుతం మండలంలో సంస్థ అందిస్తున్న సేవలను విస్తరించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రణాళికలను సిద్ధం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద 30మంది వృద్ధులకు దుప్పట్లు, 14మందికి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు, మండలాధ్యక్షుడు పప్పు కృష్ణారెడ్డి అన్నారు. గడా జోగేంద్రప్రసాద్, కుక్కల కీర్తికుమార్, జుత్తుగ సూర్యచంద్రం, కొయ్య నాగరాజు, భూరెడ్డి వాసు, మురళీ, రాధాకృష్ణ పాల్గొన్నారు.

తాళ్లపూడి: తాడిపూడిలో కేన్సర్‌తో బాధపడుతున్న కుక్కల వెంకటేష్ వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించినట్టు సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ తెలిపారు. కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన హనుమంతరావు, గెడ్డం సాయిబాబా, వి.చంద్రయ్య, బొర్రా శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాల అందజేత



బాధితులకు నిత్యావసరాలు అందజేస్తున్న తహశీల్దార్ కృష్ణారావు

నల్లజర్ల, జూలై 28: ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు కూలిపోయిన వారికి ఆదివారం నిత్యావసరాలు అందజేశారు. మండలంలోని అనంతపల్లి, చోడవరం, నభీపేట, తెలికిచర్ల గ్రామాల్లో 28 కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలు, రూ.3 వేలు నగదు అందించారు. కార్యక్రమాల్లో తహశీల్దార్ కృష్ణారావు, సివిల్ సప్లై డీటీ సత్యనారాయణ రాజు, జమ్ముల సతీష్, గురిమిల్లి శ్రీనివాస్, శెట్టిపల్లి శివనాగరాజు, వల్లిరెడ్డి సతీష్, పిసిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

గోపాలపురం: మండలంలోని చిట్యాల గ్రామంలో ఇల్లు కూలిన కుటుంబానికి బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నూతంగి సరోజిని, టీడీపీ నాయకులు గద్దే హరిబాబు, శ్రీనివాస్, నూతంగి దొరబాబు, గద్దే యుగంధర్ పాల్గొన్నారు.

ఏఎంసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శివ



శివను సత్కరిస్తున్న రాష్ట్ర నాయకులు

కొవ్వూరు, జూలై 28: వ్యవసాయ మార్కెట్ కమిటీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పోలిశెట్టి శివ ఎన్నికయ్యారు. ఆదివారం ప్రకాశం జిల్లా దర్శిలో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొవ్వూరుకు చెందిన శివను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను కొవ్వూరు ఏఎంసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు నక్కా వెంకటరత్నం తదితరులు అభినందించారు.

తహశీల్దార్ సావిత్రికి సత్కారం



తహశీల్దార్ సావిత్రిని సత్కరిస్తున్న రెవెన్యూ సిబ్బంది

చాగల్లు, జూలై 28: తహశీల్దార్ ఎం.సావిత్రి బదిలీపై వెళుతున్న సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించారు. ఆమె ఏఎస్ఆర్ జిల్లాకు బదిలీపై వెళ్లగా డీటీ నిరంజన్ ఇన్‌చార్జి తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చాగల్లుకు బదిలీపై వచ్చానని, ఇక్కడి ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జనసేన విస్తృతస్థాయి సమావేశం

రాజానగరం, జూలై 28: జనసేన పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం, నియోజకవర్గ క్రియా వలంటీర్ల ముఖ్య సమావేశం ఈ నెల 29న జరుగుతుందని నాయకుడు వేగిశెట్టి రాజు ఆదివారం తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 3గంటలకు నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని రాయల్ కన్వెన్షన్ హాల్లో జరిగే ఈ సమావేశానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, నియోజకవర్గ క్రియా వలంటీర్లు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పునరావాస కేంద్రాలకు తరలండి

- మద్దూరులంక, పల్లిపాలెం ప్రజలకు హెచ్చరిక
- వరద పరిస్థితిని పరిశీలించిన సబ్‌కలెక్టర్ శ్రీవాస్తవ



మద్దూరులంకలో వరద పరిస్థితిని సబ్ కలెక్టర్‌కు వివరిస్తున్న ఏఈ సునీల్‌బాబు

కొవ్వూరు, జూలై 28: ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరి నదికి పెద్దఎత్తున వరద నీరు వచ్చి చేరుతుండడంతో మద్దూరులంక, పల్లిపాలెం గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి రావాలని సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ హెచ్చరించారు. వరద ప్రవాహం అంతకంతకు పెరుగుతుండడంతో ఆదివారం సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ వివిధ శాఖల అధికారులతో కలిసి కొవ్వూరు పట్టణ, మండలంలో వరద పరిస్థితిని పరిశీలించారు. మద్దూరులంక గ్రామంలో బలహీనంగా ఉన్న ఏటగట్టును ఇసుకబస్తాలతో పటిష్ట పరిచిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఇసుక బస్తాల కింద నుంచి కొంచెం కొంచెంగా వరద గ్రామంలోకి వస్తుండడంతో మరిన్ని ఇసుకబస్తాలు వేయాలని అధికారులకు సూచించారు. ఏజీఆర్‌బీ ఏఈ ఆర్.సునీల్‌బాబు వరద పరిస్థితిని వివరించారు. మద్దూరులంక గోదావరి ఏటిగట్టుపై పల్లిపాలెంలో పర్యటించి వరద ఉధృతి పెరుగుతుండడంతో గ్రామస్థులు మద్దూరు జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలి రావాలని అవగాహన కల్పించారు. పల్లిపాలెం వలస వచ్చిన 18 మత్స్యకార కుటుంబాలను ఉన్నాయన్నారు. వారంతా జిల్లా యంత్రాగానికి సహకరించాలని కోరామన్నారు. గోదావరి వరద మరింత పెరిగినా, గట్టుకు గండిపడి రహదారిపై వరద నీరు చేరినా సురక్షిత ప్రాంతాలకు తరలించడం కష్టమవుతుందన్నారు. పునరావాస కేంద్రంలో ఆహార వసతి, తాగునీరు, వైద్యసేవలు, సౌకర్యాలు ఏర్పాటుచేశామన్నారు. నదిలో స్నానాలకు, చేపల వేటకు, పశువులను మేత కోసం లంకలలోకి వెళ్లడం నిషేధించామన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వెంట వీఆర్వో జి.వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



మద్దూరులంకలో బలహీనంగా ఉన్న ఏటిగట్టు వద్ద వేసిన ఇసుకబస్తాలు

మద్దూరు జడ్పీ హైస్కూల్‌లో పునరావాస కేంద్రం

గోదావరి వరద ఉధృతి అధికంగా ఉన్నందున ముంపుగ్రామాల ప్రజల సౌకర్యార్థం మద్దూరు జడ్పీ హైస్కూల్లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినట్టు ఇన్‌చార్జి తహశీల్దార్ కె.అజయ్‌బాబు తెలిపారు. పునరావాస కేంద్రంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటుచేశామన్నారు. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక అమలులో ఉన్నందున మండలంలోని మద్దూరులంక, పల్లిపాలెం గ్రామాలలో పర్యటించి, ముంపు ప్రాంతాల ప్రజలను హెచ్చరించారు. ముందస్తు జాగ్రత్త చర్యగా పునరావాస కేంద్రానికి రావాలని సూచించారు. వరద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది 24గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నదీ తీరం వెంబడి వరద పరిస్థితిని పర్యవేక్షించడానికి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసుశాఖకు సూచించామన్నారు. నదిలో ప్రవాహం అధికంగా ఉందని, నదీ తీరంలో స్నానాలు, సెల్ఫీల కోసం గోదావరి ఏటిగట్ల వద్దకు, మద్దూరులంక వద్ద బ్యారేజ్ వద్దకు, నదిలోను దిగరాదని హెచ్చరించారు.

ఎగువన తగ్గుతూ..దిగువన పెరుగుతూ..

- ధవళేశ్వరం వద్ద 15.70అడుగులకు గోదావరి నీటి మట్టం
- 15,90,761 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల



కాటన్ బ్యారేజ్ వద్ద వరద ప్రవాహ ఉధృతి

ధవళేశ్వరం, జూలై 28: పది రోజులుగా పెరుగుతూ తగ్గుతూ ఉధృతంగా ప్రవహించిన గోదావరి ఎగువ నుంచి వస్తున్న వరద నీరు తగ్గుతూ ఉండడంతో ధవళేశ్వరం వద్ద ఆదివారం మధ్యాహ్నం వరకు ఆపై నిలకడగా కొనసాగుతోంది. సోమవారం ఉదయానికి నీటి మట్టంలో తగ్గుదల నమోదుకావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువున భద్రాచలం వద్ద 53.90అడుగుల వరకు, ధవళేశ్వరం వద్ద 15.70అడుగుల వరకు అత్యధికంగా నీటిమట్టం పెరిగి 16లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. ధవళేశ్వరం వద్ద శనివారం అర్ధరాత్రి 14.50అడుగులకు చేరిన నీటి మట్టం ఆదివారం ఉదయానికి 15అడుగులకు పెరిగింది. ఆపై మరింత వేగంగా పెరిగిన నీటి మట్టం రాత్రి 11గంటలకు 15.80అడుగులకు చేరుకుని నిలకడగా కొనసాగుతోంది. ఈ సమయంలో కాటన్ బ్యారేజ్ ద్వారా అత్యధికంగా 15,99,761క్యూసెక్కులు సుమద్రంలోకి ప్రవహిస్తుంది. ఎగువన భద్రాచలం వద్ద 3వ ప్రమాదహెచ్చరికను దాటిన నీటి మట్టం శనివారం రాత్రి 11గంటలకు 53.90అడుగుల వరకు పెరిగింది. ఆపై క్రమంగా తగ్గుముఖం పట్టిన నీటి మట్టం 53అడుగుల దిగువకు చేరడంతో 3వ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. ఆపై మరింత వేగంగా తగ్గుతూ ఆదివారం రాత్రి 7గంటల సమయానికి 48.70అడుగులకు చేరుకుంది. రాత్రి 2వ ప్రమాదహెచ్చరికను, సోమవారం నాటికి మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించేదిశగా నీటి మట్టం తగ్గుతూ ఉంది

అప్రమత్తంగా అధికారులు

ధవళేశ్వరం వద్ద 15.70అడుగుల వరకు నీటి మట్టం పెరగడంతో ఫ్లడ్ సెక్షన్ అధికారులు అప్రమత్తతతో వ్యవహరిస్తూ, బలహీన ఏటిగట్లు, అవుట్‌పాల్స్ స్లూయిజ్‌ల వద్ద వరద నియంత్రణ సామగ్రితో అదనపు రక్షణ కల్పిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో గోదావరి నీటి మట్టం తగ్గడం, ధవళేశ్వరం వద్ద నిలకడగా కొనసాగుతుండడంతో అధికారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే 10 రోజులుగా ఏటిగట్లు వరద నీటిలో నాని ఉండడంతో నీటి మట్టం తగ్గే సమయంలో ఆ ఒరవడికి ఏటిగట్టు కోతకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



15అడుగులకు పైగా చేరిన నీటి మట్టాన్ని సూచిస్తున్న సూచీ

టెంపుల్ టూరిజంగా రాజమహేంద్రి అభివృద్ధి

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



అన్నప్రసాద వితరణ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: టెంపుల్ టూరిజంగా రాజమహేంద్రవరాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక తిలక్ రోడ్డులోని సాయిబాబా ఆలయం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. దీనికి ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు విచ్చేసి స్వయంగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు రాజమహేంద్రవరాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. రానున్న పుష్కరాల నాటికి టెంపుల్ టూరిజం పూర్తి చేయాలనేది లక్ష్యమన్నారు. అప్పారావు మాట్లాడుతూ ఈ ఆలయం వద్ద ఏటా ఆరు సార్లు అన్నదానం చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ఈషకు సత్కారం

అండర్-17 ఏషియన్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్‌కు ఎంపికైన క్రీడాకారిణి రాజమహేంద్రవరానికి చెందిన కాండ్రపు దుర్గా ఈషను స్థానిక నారాయణపురం ఇండోర్ స్టేడియంలో ఘనంగా సత్కరించారు. దీనికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి, ట్రిప్స్ స్కూల్ అధినేత బాలత్రిపుర సుందరి ముఖ్యఅతిథులుగా విచ్చేసి ఈషను సన్మానించారు. ట్రిప్స్ ద్వారా ఆర్థిక సాయం చెక్కును అందించారు. ఈషకు ప్రభుత్వంతో పాటు భవానీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాయం అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఈష మాట్లాడుతూ 2028లో జరిగే ఒలింపిక్స్‌లో పాల్గొనే లక్ష్యంతో బ్యాడ్మింటన్ సాధన చేస్తున్నట్టు తెలిపింది. కార్యక్రమంలో ఈష తండ్రి రాజారెడ్డి, కోచ్ విజయ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, యిన్నమూరి దీపు, నక్కాదేవి వరప్రసాద్, రెడ్డి మణి, ఉప్పులూరి జానకిరామయ్య, శెట్టి జగదీష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయా ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న ఉన్నమట్ల కల్యాణి

నల్లజర్ల, జూలై 28: మండలంలోని అచ్చన్నపాలెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఆయా ఉన్నమట్ల కల్యాణి కూటమి నాయకుల వేధింపులతో ఆత్మహత్యాయత్నం చేసినట్టు భర్త ఆంజనేయులు తెలిపారు. కూటమి నాయకుల ఒత్తిడితో ఐసీడీఎస్ అధికారులు తన భార్యకు శనివారం మెమో జారీ చేశారని, దీనితో మనస్తాపం చెందిన తన భార్య.. తాను ఇంటి వద్ద లేని సమయంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా నల్లజర్ల పీహెచ్‌సీకి తీసుకెళ్లగా మెరుగైన వైద్య నిమిత్తం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు ఆంజనేయులు చెప్పారు.

కొవ్వూరులో దశ చండీ మహాయాగం

కొవ్వూరు, జూలై 28: కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో వేంచేసియున్న సుందర గోవిందుని గోశాలలో దశ చండీ మహాయాగం నిర్వహించారు. ఆదివారం గోశాల యాగశాలలో సుందర గోవిందుని ఆలయ వ్యవస్థాపకుడు పారుపూడి సూర్యరామ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ యాగాన్ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వారికి యాగ రక్ష, ప్రసాద వితరణ చేశారు.

ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్‌కు నివాళి



ఉండ్రాజవరం, జూలై 28: మండలంలోని తాడిపర్రు గ్రామంలో రైతుబాంధవుడు, కళాప్రపూర్ణ ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆదివారం రైతులు, ఆంధ్రా సుగర్స్ కార్మికులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైతులను వ్యవసాయ సేద్యంలో ఆయన ప్రోత్సాహించిన తీరును కొనియాడారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, రైతులు జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులకు శిక్షణ



తాళ్ళపూడి, జూలై 28: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ కార్యక్రమాలను విస్తరింపజేసేందుకు కృషి చేస్తున్నట్టు జిల్లా కార్యవాహ సి.నారాయణరెడ్డి తెలిపారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలకు నాంది పలుకుతూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ఆదివారం తాళ్లపూడిలోని కరిబండి కళాశాల ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. క్రియాశీలకమైన స్వయం సేవకుల నిర్మాణం జరగాలని, ప్రజలంతా సమానమనే భావం కలిగే విధంగా సంఘ విస్తరణ, శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్టు సంఘ గోదావరి జిల్లాల కార్యవాహ మాణిక్యాలరావు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు బొర్రా శ్రీరామమూర్తి, అడ్డా శ్రీరమమోహన్, అనంతం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మార్కొండపాడులో బంగారం చోరీ

చాగల్లు, జూలై 28: మండలంలోని మార్కొండపాడులో ఉదయగిరి పద్మనాభం ఇంటో చోరీ జరిగింది. పోలీసులు, ఇంటి యజమాని వివరాల ప్రకారం.. పద్మనాభం కిరాణా వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 23న కుమార్తె పుట్టినరోజు వేడుకలకు భార్య రాణితో కలిసి హైదరాబాద్ వెళ్లి ఆదివారం ఇంటికి వచ్చారు. ఆ సమయంలో ఇంటి గేటు తాళం వేసింది వేసినట్లే ఉంది, కాని ఇంట్లో బీరువా తాళాలు పగులగొట్టి ఉందని, లోపల ఉంచిన సుమారు 45 కాసుల బంగారం వస్తువులు చోరీకి గురయ్యాయని పద్మనాభం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

నిడదవోలు, జూలై 28: మండలంలోని పందలపర్రు ఇసుక ర్యాంపులో 2019-2024 జూన్ వరకు పరిమితికి మించి ఇసుక తవ్వకాలు జరిగాయని, దీనిపై దర్యాప్తు చేయాలని జిల్లా మైనింగ్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రమేష్ తెలిపారు.

పంచాయతీ కార్మికుడి మృతికి సంతాపం

తాళ్ళపూడి, జూలై 28: మండలంలోని అన్నదేవరపేటలో పంచాయతీ కార్మికు డు బొంతు వెంకటేష్ (60) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఈ సందర్భంగా అతని కుటుంబానికి సహోద్యోగులు, అన్నదేవరపేట, వేగేశ్వరపురం, ప్రక్కిలంక తదితర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం, నిత్యావసర వస్తువులు అందించారు. కార్యక్రమంలో ముప్పిడి రవికుమార్, కొండే వెంకటేష్, గెడ్డం అరవాలరాజు, నాని, శ్రీను, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర ప్రణాళిక

- రాజమహేంద్రవరంలో ఆక్రమణల తొలగింపునకు చర్యలు
- ట్రాఫిక్ డీఎస్పీతో కలిసి కమిషనర్ కేతన్ గార్గ్ తనిఖీలు



కోటిపల్లి బస్టాండ్ సెంటర్‌లో డీఎస్పీకి సూచనలిస్తున్న కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: రాజమహేంద్రవరంలో ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తామని నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. ఆదివారం స్థానిక కోటిపల్లి బస్టాండ్‌తో పాటు పలు సెంటర్లను ట్రాఫిక్ డీఎస్పీ వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన కేంద్రమైన రాజమహేంద్రవరంలో ట్రాఫిక్‌ను పూర్తిగా క్రమబద్ధీకరణ చేయాల్సి ఉందని, అందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ సిద్ధం చేసి ఆక్రమణల తొలగింపునకు సమగ్ర నివేదిక అందించాలన్నారు. నగరంలోని అన్ని సీసీ కెమెరాలు పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 2027లో గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం ఆమోదించిన ప్లాన్‌ను అనుసరించి నిర్మాణాలు ఉండాలని, రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని పేర్కొన్నారు. నగరంలో ఆటోలు, ఇతర వాహనాలు నిర్దేశిత ప్రాంతాల్లోనే పార్కింగ్ చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుం వసూలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆటో డ్రైవర్లకు కమిషనర్ కేతన్ అవగాహన కల్పించారు.

నిడదవోలు పోలీస్‌స్టేషన్ తనిఖీ

నిడదవోలు, జూలై 28: సమష్టి కృషి సమన్వయంతో అక్రమ మద్యం, గంజాయి, సారా రవాణాను నియంత్రించాలని జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ పోలీసులను ఆదేశించారు. ఆదివారం ఆయన నిడదవోలు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి కేసుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు విజిబుల్ పోలీసింగ్, రాత్రి వేళ గస్తీ పెంచాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా విధులు నిర్వర్తించాలన్నారు. ఆయన వెంట కొవ్వూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి ఉన్నారు.

మోదకొండమ్మకు ఎమ్మెల్యే బత్తుల పూజలు

కోరుకొండ, జూలై 28: మండలంలోని శ్రీరంగపట్నంలో మోదకొండమ్మ జాతర సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, టీడీపీ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణచౌదరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలు బహూకరించింది. పలు సాంస్కృతిక కార్యక్రమాలను వారిద్దరూ తిలకించారు.

వీరలింకపల్లిలో వ్యక్తిపై దాడి

గోకవరం, జూలై 28: వ్యక్తిపై దాడి చేసిన ఘటనపై గోకవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్ఐ కె.నాగరాజు కథనం ప్రకారం.. మండలంలోని వీరలింకపల్లికి చెందిన పైడమల్ల సోమరాజుకు అదే గ్రామానికి చెందిన అల్లాడి నాగేశ్వరరావుకు కొంతకాలంగా భూమి తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో సోమరాజు ఆదివారం తన పొలం వద్ద పని చేసుకుంటుండగా నాగేశ్వరరావు వెళ్లి ఓ వస్తువుతో దాడి చేసి వీపుపై గాయపరిచాడు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

శెట్టిబలిజ ఉచిత వివాహ పరిచయ వేదిక

రాజమహేంద్రవరం సిటీ, జూలై 28: రాజమహేంద్రవరం ఆల్కాట్ తోటలోని గేదల నూకరాజు కళ్యాణ మండపంలో రాష్ట్ర శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వివాహ పరిచయ వేదికకు విశేషస్పందన లభించింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానబోయిన రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 105 మంది వరులు, 177 మంది వధువులకు సంబంధించిన దరఖాస్తులు రాగా వారి తల్లిదండ్రులు మాట్లాడుకున్నారు. నవంబరు 3న మరో ఉచిత వివాహపరిచయ వేదిక నిర్వహించనున్నట్టు రామారావు చెప్పారు. శెట్టిబలిజ ఏలూరు సంఘం అధ్యక్షుడు కోడి దుర్గారావు, జర్నలిస్ట్ (హైదారాబాద్) వాసంశెట్టి రాధాకృష్ణ ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో వేదిక కమిటీ సభ్యులు మట్టపర్తి సత్యనారాయణ, గుబ్బల ఉదయభాస్కర్, బొక్కా సత్యవెంకట ప్రతాప్, చెల్లుబోయిన వెంకటేశ్వరరావు, లావేటి సత్యనారాయణ, గుత్తుల సుబ్రహ్మణ్యం తదితరులను సత్కరించారు.

తిరుపతి వేంకట కవులు అజరామరులు

రాజమహేంద్రవరం కల్చరల్, జూలై 28: అవధాన బ్రహ్మలు తిరుపతి వేంకట కవులు, తమ అవధానాలతో తెలుగు దేశమంతా జైత్రయాత్ర సాగించిన ఇంద్రజాలికులని ప్రజాపత్రిక ఎడిటర్ సుదర్శన్ అన్నారు. కళాగౌతమి ఆధ్వర్యంలో ఆదివారం నటరాజ నృత్య కళాక్షేత్రంలో తిరుపతి వేంకట కవులపై జరిగిన చర్చా వేదికకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. అలవోకగా వేలకొలది పద్యాలను చెప్పి, తెలుగు నాట అవధానాలను స్వర్ణయుగంగా మలిచిన కీర్తి తిరుపతి వేంకట కవులకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీవీఎస్ మూర్తి, ప్రముఖ రచయిత నీలకంఠరావు, అధ్యక్షుడు పీవీబీ సంజీవరావు, సప్పా దుర్గాప్రసాద్, పిల్లి నిర్మల, కవులు సత్యనారాయణ, ఓబులేసు, బీహెచ్ రమాదేవి పాల్గొన్నారు.

ఘనంగా ఎస్పీ బాలు స్వర స్మరణోత్సవం

రాజమహేంద్రవరం కల్చరల్, జూలై 28: గాన గంధర్వ ఎస్పీ బాలసుబ్రమణ్యం పాటల మాధుర్యం తెలుగు వారి హృదయాల్లో అజరామరంగా నిలిచిపోతుందని, ఆయన విగ్రహాన్ని గోదావరి బండ్‌లో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాకా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక విక్రమహాలులో ఆదివారం ఏర్పాటు చేసిన ఎస్పీ బాలు స్వర స్మరణోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన సంగీత విభావరిలో కంటే వీరన్నచౌదరి, వట్టి గంగా కిషోర్, ఎస్.రామ రాజు, బోడపాటి శ్రీనివాస్, బొడ్డు దేవకుమార్ తదితర గాయనీ గాయకులు గీతాలు అలపించారు. జీవీ రమణ నిర్వహించిన ఈ కార్యక్రమానికి గాలి సుబ్బరాజు, వేగిశెట్టి కోదండ రామారావు, తోట సుబ్బారావు, దొండంపాటి సత్యంబాబు, డి.రాజకుమార్ వడియార్ విచ్చేశారు.

సినిమా గైడ్

కొవ్వూరు	
యువరాజ్‌మాల్ వై.స్క్రీన్1	రాయన్
వై.స్క్రీన్2	కల్కి
దేవిశ్రీ(గాయత్రి)	ప్రభుత్వ జూనియర్ కళాశాల
అనన్య	డెడ్‌పూల్ ఉల్వరిన్
నిడదవోలు	
వీ మ్యాక్స్	డెడ్‌పూల్
రాధాకృష్ణ	రాయన్
శ్రీగణపతి	కల్కి
దేవరపల్లి	
శ్రీరామ్ సినీ మ్యాక్స్	కల్కి
శ్రీరామ్ సినీ మ్యాక్స్	కల్కి
నల్లజర్ల	
శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్ స్క్రీన్1	భారతీయుడు-2
స్క్రీన్ 2	కల్కి
శ్రీనివాస	---